Regd No H/NL 18 ఏడిప్రతి 41) పైసలు శుక్రవారం 31-10-75

"సోనా" బ్రాండ్
విత్తనములు వాడండి!
అధిక దిగుబడి సాధించండి!
మావద్ద S. S C వారి
హైబ్రిడ్ సి. ఎన్. హెచ్. - 1
సి. ఎన్. హెచ్. - 5
మావద్ద దొరకును.
ఫార్మర్ సీడ్ సెంటర్
కె. వి. ఆర్. షెడ్డు ఎదురుగా
ట్రంకురోడ్డు – నెల్లూరు.

సూర్యోదయం

స్థాపకులు : నెల్లూరు వెంకటరామానాయుడుగారు.
సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 44

"దీపా" – "శుభ"
ఏనాటివో
పత్రగిరి హిందూలియమ్
ఏ యీ బాసో
పత్రగిరి హిందూలియమ్.
★★★
విజయా హిందూలియం
డిస్ట్రిబ్యూటర్స్
దివ్యబజారు – నెల్లూరు
ఫోన్ : 1515

ది నెల్లూరు ఫిలిం డిస్ట్రిబ్యూటర్సు
బృందావనం
నెల్లూరు

మాతో సహకరించిన డిస్ట్రిబ్యూటర్సుకు, నెల్లూరుజిల్లా సినీప్రదర్శకులకు

మా దీపావళి శుభాకాంక్షలు

ప్రదర్శనకు సిద్ధముగావున్న చిత్రాలు

1) తెనాలి రామకృష్ణ- N.T రామారావు. A. నాగేశ్వరరావు, భానుమతి,
2) పల్లెటూరిపిల్ల – రామారావు, నాగేశ్వరరావు.రంగారావు,అంజలి
3) కళ్యాణమంటపం (కలర్)-శోభన్‌బాబు, కాంచన, అంజలి గుమ్మడి
4) తేనెమనసులు (కలర్) - కృష్ణ, రాంమోహన్, సంధ్యారాణి, సుకన్య
5) గుండెలుతీసిన మొనగాడు (కలర్) కాంతారావు జ్యోతిలక్ష్మి
6) పిడుగురాముడు - రామారావు, రాజశ్రీ, వాణిశ్రీ, రాజనాల
7 కార్తవరాయునికథ- రామారావు, సావిత్రి, ముక్కామల, పద్మనాభం
8) లక్షాధికారి - రామారావు, కృష్ణకుమారి, రేలంగి, గుమ్మడి, గిరిజ
9) దేవాంతకుడు- రామారావు, కృష్ణకుమారి, రఘురామయ్య, రంగారావు
10) గుడిగంటలు- రామారావు, జగ్గయ్య, కృష్ణకుమారి, వాసంతి
11) బాగ్దాద్ గజదొంగ రామారావు, జయలలిత, గీతాంజలి, పద్మనాభం
12) చేతబ్రోహులు - రామారావు, శోభన్‌బాబు, రామకృష్ణ, దేవిక
13) రాజపేద - రామారావు, రంగారావు, మాలతి, రేలంగి
14) సారంగధర - రామారావు, రంగారావు, భానుమతి పద్మనాభం
15) చెరపకురా చెడేవు - రామారావు, ఆర్ నాగేశ్వరరావు, జానకి
16) పెండ్లిపిలుపు - రామారావు, దేవిక, రేలంగి, గిరిజ, కన్నాంబ
17) కాడెద్దులు ఎకరం నేల - రామారావు జానకి, రేలంగి
18) ఆప్తమిత్రులు- రామారావు,కాంతారావు,కృష్ణకుమారి, రాజసులోచన
19) టైగర్‌రాముడు - రామారావు, రేలంగి, రంగారావు రాజసులోచన
20) బంగారుగాజులు - నాగేశ్వరరావు, భారతి, విజయనిర్మల
21) పెళ్ళినాటి ప్రమాణాలు - నాగేశ్వరరావు జమున, రంగారావు
22) సుమంగళి - నాగేశ్వరరావు సావిత్రి, జగ్గయ్య
23) జయభేరి - నాగేశ్వరరావు అంజలి, గుమ్మడి, రంగారావు
24) స్వప్నసుందరి - నాగేశ్వరరావు, అంజలి, ముక్కామల
25) బ్రతుకుతెరువు - నాగేశ్వరరావు సావిత్రి, రంగారావు
26) దొంగల్లోదొర - నాగేశ్వరరావు, జమున, జి. వరలక్ష్మి, గుమ్మడి
27) స్త్రీ సాహసం - నాగేశ్వరరావు, అంజలి
28) మనసు మాంగల్యం – నాగేశ్వరరావు, జమున, అంజలి
29) మాయలమారి – నాగేశ్వరరావు, అంజలి
30) సౌదామిని - నాగేశ్వరరావు, అంజలి
31) రేపునీదే - జగ్గయ్య, కృష్ణకుమారి: రంగారావు
32) మెరుపువీరుడు - కాంతారావు, రాజశ్రీ, విజయలలిత, రాజనాల
33) ఉక్కుపిడుగు కాంతారావు, రాజశ్రీ, విజయలలిత, సత్యనారాయణ
34) లోకం మారాలి (కలర్) – వాణిశ్రీ, విజయలలిత, జయశంకర్,
35) మొనగాళ్ళు మోసగాళ్ళు - సావిత్రి, నాగయ్య, జయశంకర్
36) జింబో నగరప్రవేశం-ఆజాద్, చిత్ర
37) అరబ్బీ వీరుడు (జబక్) కలర్ - మహిపాల్, శామ్
38) నిండుకుటుంబం - కృష్ణ, జమున అంజలి, జగ్గయ్య, విజయలలిత
39) కలవారి కుటుంబం - రామకృష్ణ, రాజశ్రీ
40) నేను నాదేశం - రామకృష్ణ, విజయనిర్మల, గీతాంజలి
41) బావ దిద్దిన కాపురం - యస్ వి. రంగారావు దేవిక
42) ప్రేమలో ప్రమాదం–రామకృష్ణ, వాణిశ్రీ, జయంతి చలం,రాజబాబు
43) కిలాడి దొంగలు – వాణిశ్రీ, సావిత్రి నగేష్, జయశంకర్
44) జరిగినకథ - కృష్ణ, కాంచన, జగ్గయ్య, రాజనాల
45) రౌడి రాణి – విజయలలిత, సత్యనారాయణ, నెల్లూరు కాంతారావు
46) అవ్వయ్యార్ – సుందరాంబాళ్, (తెలుగు కామెంటరీ)
47) అత్తను దిద్దిన కోడలు-జమున, యస్. వరలక్ష్మి హరనాథ్, రాజశ్రీ
48) ప్రేమకానుక- హరనాథ్ విజయనిర్మల
49) దున్నేవాడిదే భూమి - శివాజి బి సరోజ, విజయనిర్మల
50) నాగపంచమి – నాగయ్య, అంజలి
51) కన్నెపిల్ల – రవిచందర్, జయలలిత, నగేష్, రంగారావు
52) పసివానిపగ – విజయలలిత, త్యాగరాజు, విజయచందర్
53) పంజరంలో పసిపాప – రామకృష్ణ, జ్యోతిలక్ష్మి, రాజశ్రీ
54) నడమంత్రపుసిరి-హరనాథ్ విజయనిర్మల నాగభూషణం
55) కన్నకొడుకు – జగ్గయ్య కృష్ణకుమారి
56) రంగమహల్ రహస్యం – విజయలలిత, భారతి, ఉదయకుమార్
57) సికిందరాబాద్ సి ఐ డి -యం జి. రామచంద్ర, వాణిశ్రీ, జ్యోతిలక్ష్మి
58) రామాలయం – శోభన్‌బాబు విజయనిర్మల, జమున జగ్గయ్య
59) బావ మరదళ్ళు – రమణమూర్తి, బాలయ్య, కృష్ణకుమారి
60) భూలోకంలో యమలోకం – కాంతారావు, రాజశ్రీ రాజనాల
61) శ్రీలక్ష్మమ్మకథ – నాగేశ్వరరావు అంజలి
62) గురువునుమించిన శిష్యుడు – కాంతారావు, రాజశ్రీ, రాజనాల
63) జ్వాలాదీపరహస్యం – కాంతారావు, కృష్ణకుమారి, నె. కాంతారావు
64) మహాబలుడు – కృష్ణ, వాణిశ్రీ
65) మేమే మొనగాళ్లం – జయశంకర్, జయలలిత
66) దోపిడి దొంగలు – యం. జి ఆర్., జయలలిత, జయంతి, నగేష్
67) తిరుగుబాటువీరుడు-శివాజి, జయలలిత, నగేష్, ముత్తురామన్
68) మోహిని రుక్మాంగద – బాలయ్య, జమున, మిక్కిలినేని
69) దొంగలకుమించిన దొంగ – ఉదయకుమార్
70) జీవితం–వైజయంతిమాల, యస్ వరలక్ష్మి, C. H. నారాయణరావు

Please Visit Chellarams NELLORE

జమీన్‌రైతు

శ్రీ రాక్షస ఆశ్వయుజ బహుళ ద్వాదశి
31-10-1975 శుక్రవారం

నవంబరు 1-19

నవంబరు 1 మనకు రెండు విధాల ప్రాముఖ్యంగలదినం. ఆంధ్రప్రదేశ్ అవతరించిన రోజది; పంచాయితీరాజ్ వ్యవస్థ ప్రారంభమైనరోజది. ఆవ్యవస్థకు ఇరవై ఐదేళ్ళు వచ్చిన సందర్భంలో పంచాయితీ రజతోత్సవాన్ని భారీ ఎత్తున జరుప నిశ్చయించింది మన రాష్ట్ర ప్రభుత్వం. అందుకు 1 తేది నుండి 19 తేది వరకు వేడుకలు ఏర్పాటు చేస్తున్నది వారోత్సవాలు, మాసోత్సవాలు అని కాకుండా పంతొమ్మిదిరోజులు ఏర్పాటు చేయడానికి కారణం, ఆంధ్రప్రదేశ్ దినోత్సవాన్ని నెహ్రూ జన్మ దినోత్సవంగుండా ప్రధాని ఇందిరాగాంధీ పుట్టినరోజుకు కలపడం ప్రభుత్వ సదుద్దేశ్యమై వుంటుంది. ఇప్పుడు ఏకార్యక్రమమైనా ఇందిరాగాంధీ, ఇరవై సూత్రాలు తాకకుండా సాగిపోవడానికి వీలులేదుగదా!

ఈ నవంబరు ఒకటి, అంటే ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం, ఆంధ్రులకు ఆనంద దాయకమైనదనే చెప్పాలి. వేర్పాటుధోరణులు కలలనుండికూడా తొలగిపోయినట్లు కనపడుతున్న సమయం యిది. రెండుఉద్యమాలతో దద్దరిల్లిన ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు స్థిమితపడుతున్న స్థిమితపడడమేకాదు; కుంటుబడిన అభివృద్ధి కార్యక్రమాల విషయంలో శరవేగంతో పురోగమిస్తున్నది. వేర్పాటు ఉద్యమాలకు కొందరు రాజకీయనాయకుల స్వార్థ కారణాలు మూలమయ్యాయి అత్యయిక పరిస్థితి వున్నాన అటువంటి కారణాలకు యిప్పుడు ఆస్కారం లేకుండాపోయింది; నాయకులనేవాళ్ళ నోరుమెదపడానికివీలు లేకుండాపోయింది. ఆయితేఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం యింత ప్రశాంత స్తిమిత గంభీర వాతావరణం కలిగి వుండడానికి యిదొక ముఖ్యకారణంగా భావించవచ్చు.

అంతకంటే ముఖ్యమైంగా భావించదగినది ముఖ్యమంత్రిగా శ్రీ వెంగళరావు యిచ్చిన చైతన్యవంతమైన, వర్గరహితమైన, అభివృద్ధికరమైన నాయకత్వం. ఏ సమస్యనూ నానవేయకుండా, ఏవిషయానికీ నిర్లిప్తనమలకుండా, ఎప్పటికప్పుడు ఎప్పటికప్పుడు చకచక పరిష్కరించే ఆయన పాలనావైశిష్ట్యం రాష్ట్ర ప్రజలహృదయాలనుచూరగొనడమేకాక, దేశనాయకుల ప్రశంసలకుకూడా పాత్రమైంది. తిండిలోటు లేదు, అధికధరల సమస్యలేదు, నిత్యావసర వస్తువులకొరతలేదు, ఆర్థికమైన బాధలు లేవు. అసాధారణమైన ఈ అనుకూల పరిస్థితిని ప్రజల అనుభూతికి తేడంలో వెంగళరావు నాయకత్వం విజయవంతమైంది. ఉత్తమాటలుకాకుండా గట్టిచేతల వల్ల ఆయన నాయకత్వం ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నది. బహుశా యిన్ని ప్రాజెక్టులు, అభివృద్ధికార్యాలు మరే ముఖ్యమంత్రి హయాంలోను యింత స్వల్పకాలంలో జరగలేదేమోననిపిస్తుంది పునాదిరాళ్లువేసి మరచిపోయిన కార్యక్రమాలకు, అడిగడిగి విసుగుబుట్టి విరమించుకున్న కార్యక్రమాలకు ప్రాణప్రతిష్ఠ చేసి, నిధులు కేటాయించి, పని జరిగేట్లుచేసి ప్రజోత్సాహాన్ని వరవళ్ళు త్రొక్కించాడు వెంగళరావు. ఒక్క మాటలో చెప్పాలంటే వెంగళరావుగారి నాయకత్వం నిర్మాణాత్మకమైనదిగా రుజువుచేసుకున్నది. ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాన్ని లాంఛనప్రాయమైన వుత్సవంగా కాకుండా ప్రజలు సంతోషంతో పాలుపంచుకునే వుత్సవం గావించింది ఆయన ముఖ్యమంత్రిత్వం. ఈ సందర్భంలో ఆయనను హృదయపూర్వకంగా అభినందించితీరాలి.

దేశనష్టం మనకేనష్టం!

ఇక పంచాయితీ రజతోత్సవం సగర్వంగా, సంతృప్తిగా జరుపుకోతగినట్టిదే. ఎన్నిలోపాలైనా వుండవచ్చు, ఎన్ని దెబ్బలైనా వుండవచ్చు, ఎంతగా దుర్వినియోగం గావింపబడినా వుండవచ్చు కాని, పంచాయితీరాజ్ వ్యవస్థ గ్రామీణ వికాసానికి, అభివృద్ధికి అద్వితీయంగా తోడ్పడింది ప్రణాళికాగతమైన అభివృద్ధిని దారి డొంకాలేని పల్లెకొంపకూడా యింతో అంతో పందుకోగలిగిందంటే, పంచాయితీరాజ్ సంస్థలవల్లనేనని చెప్పితీరాలి. అంతేకాదు, ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదిగా, పార్లమెంటరీ ప్రభుత్వానికి ప్రాథమిక దశగా పంచాయితీరాజ్ సంస్థలు స్థానిక నాయకత్వాన్ని, స్థానిక పాలనాయంత్రాంగాన్ని తయారుచేశాయనికూడా చెప్పక తప్పదు.

కాని ఇటీవలి సంవత్సరాల్లో పంచాయితీరాజ్ వ్యవస్థ నామావశిష్టమై పోయింది. నిధులు లేవు, పనులులేవు - ఉపాధ్యాయుల 'పుష్టింగులు - పోస్టింగులు' వ్యవహారంతప్ప! వీటికి లభించే కొద్దిపాటి నిధులు సిబ్బంది జీతనాలకుకూడా చాలక పంచాయితీరాజ్ సంస్థలు దండగమారివనే దురభిప్రాయం ప్రజల్లో ఏర్పడింది ఇవి ప్రత్యేకంగా చేయగలుగుతున్న కార్యక్రమమేమీ లేదు కాబట్టి వీటిని రద్దుచేయడం వుత్తమమనే అభిప్రాయంకూడా ఏర్పడింది. అదీగాక పంచాయితీరాజ్ సంస్థ పాలనలో ఇటు అనధికార్లకు, అటు అధికార్లకు పూర్తి స్వేచ్ఛలేక, ద్వంద్వపాలనగా, విభేదాలకు ఘర్షణలకు దారితీసిన సందర్భాలు కూడా లేకపోలేదు ఎన్నుకోబడే అనధికార్లకు పూర్తి స్వేచ్ఛయివ్వక వారి భుజాలమీద అధికార్లనునిలిపి, ప్రభుత్వమూ పంచాయితీరాజ్ సంస్థలను హద్దులలో బిగించింది. ఇక ఎన్నికలకు సంబంధించి ఎన్నో లోపాలున్నాయి. పంచాయితీరాజ్ సంస్థలు కులము, ధనము, వర్గ ప్రాబల్యాలకు దాసోహంగానే వున్నాయి. పేదసాదా, బలహీనుడు- ప్రభుత్వ చేయూతతోతప్ప- స్వశక్తితో, వ్యక్తిత్వంతో వచ్చే అవకాశమే లేదు. ఇవన్నీ కొత్తవిషయాలు కాదు, కొత్తసమస్యలూకాదు. ప్రభుత్వ దృష్టిలో వున్నవే; పరిష్కారమార్గాలు ఆలోచింపబడుతున్నవే ఈ రజతోత్సవ సందర్భంలో పంచాయితీరాజ్ వ్యవస్థ పునర్నిర్మాణానికి, పునరుజ్జీవనానికి, పూర్వవికాసానికి అనువుగా పునాదులు పడాలి. పంచాయితీరాజ్ వ్యవస్థ పటిష్ఠంగావున్నప్పుడే, ప్రధాని ఇందిరాగాంధీ ప్రగతిశీలమైన కార్యక్రమంకాని, మరొకటికాని ప్రజలకు చేరటకు అవకాశం వుంటుంది. ముఖ్యమంత్రి వెంగళరావు పంచాయితీరాజ్యం నుండి పైకి వచ్చినవాడు. ఆయన హయాంలోనే పంచాయితీరాజ్ సుస్థిర ప్రాభవ భాగ్యాన్ని పొందగలదని ఆశిస్తాము.

శ్రీ నల్లపరెడ్డి బాలకృష్ణారెడ్డి మెమోరియల్

స్త్రీల నృత్య సంగీత

కళాశాల

కోట

పై కళాశాలలో చేరదలచుకున్న విద్యార్థినులు
తే 5-11-75 ది లోపల చేరవచ్చును.
వయస్సు 10 సంవత్సరములకు పైబడి
వుండవలెను.

స్త్రీల టైప్‌రైటింగు శిక్షణ కేంద్రము, కోట

షార్టుహాండు మరియు టైప్ రైటింగులో పాసై అనుభవము కలిగిన అభ్యర్థినులు తే 5-11-75 ది స్వయముగ ఉద్యోగము కొరకు ఇంటర్వ్యూకు ప్రిన్సిపాల్ ఎదుట సర్టిఫికేట్లుతోటి హాజరు కావలెను. సెలక్టుగాబడిన అభ్యర్థినికి ప్రభుత్వ స్కేలు ప్రకారం జీతం ఇవ్వబడును.

ఎల్. సి. రెడ్డి
ప్రెసిడెంటు, కాలేజి కమిటీ, కోట.

జనవాణి

పట్టభద్రుల ఎన్నిక-ఓటర్ల సమస్య

తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటర్లుగా నమోదు కావడానికి నవంబరు 7 తేదిదాకా గడువుపెట్టారు గత ఎన్నికల్లో ఓటర్లుగానున్నవారుకూడా తిరిగీ ఈసారి నమోదు చేయించుకోవాలని, దరఖాస్తుతోపాటు డిగ్రీ నకలునుకూడా జతచేసి పంపాలని ప్రకటించారు. ఎప్పుడో 20, 25 ఏళ్ళక్రితం డిగ్రీలు తీసుకొని, ఉద్యోగాల్లోనో ఇతరత్రానో స్థిరపడిన వాళ్ళను ఇప్పుడు వున్నట్లుండి డిగ్రీనకలు తెమ్మంటే, అందరికీ అది సాధ్యంకాక పోవచ్చు. ఈ నిబంధనను సడలించడమైనా జరగాలి, లేదా మరికొంత వ్యవధి అయినా యివ్వాలి.

నెల్లూరు —జె. పోలిరెడ్డి

★

గ్రామీణ ఆటలపోటీలు-నిర్వాహకుల నిర్లక్ష్యం

నెల్లూరు పోలీసు మైదానంలో 21 తేది గ్రామీణ ఆటలపోటీలు జరిగాయి. అవి జరగబోతున్నట్లు చాలాగ్రామాలకు తెలియదు; నిర్వాహకులు తెలియపరచలేదు. కనీసం స్థానిక పత్రికల్లో ప్రకటించినా బాగుండేది. అదీ జరగలేదు.

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జరపబడే ఈ పోటీల్లో గ్రామాలకు చెందిన ఆటగాళ్ళెవరూ పాల్గొనలేకపోవడం గమనార్హం. అంతేకాదు; నెల్లూరు టౌనుకు చెందిన ఆటగాళ్ళు గ్రామప్రాంతీయులుగా సర్టిఫికేట్లు తెచ్చుకొని పోటీల్లో పాల్గొన్నారు వెంకటగిరి, గూడూరు, వింజమూరు ప్రాంతాల వారు తప్ప, మిగతావారంతా నెల్లూరు టౌన్‌వాళ్ళే! పైగా 16 ఏళ్ళు పైబడనివారు పాల్గొనవలసిన ఆటల్లో 20 ఏళ్ల పైబడిన వారుకూడా పాల్గొన్నారు.

స్త్రీ క్రీడాకారుల విషయంలో మరీ అన్యాయం జరిగింది. అందరూ నెల్లూరు టౌన్ వాసులే. చుట్టుపక్కల గ్రామాల నుండి బూటకపు సర్టిఫికేట్లుతెచ్చి పోటీల్లో పాల్గొన్నారు.

మొత్తమ్మీద నెల్లూరుజిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ చాలా అలసదగా, నిర్లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించింది. అడిగేవాళ్ళు ఏరి?

నెల్లూరు —ఎ. జయరాం

• • •

నెల్లూరులో గ్రామీణ ఆటల పోటీలు జరగబోతున్నాయని డి ఇ ఓ ఆఫీసులో బోర్డు తగిలిస్తే జిల్లా అంతటికి తెలిసిపోతుందా? ఎవరిద్వారానో అల్లూరుకు ఈ వార్త అందింది; వాలీబాల్ పోటీల్లో 16 ఏళ్ళ లోపు ఆటగాళ్ళ టీము ఒకటి పాల్గొన్నది. అందులోంచి నల్గురు సెలెక్టు అయ్యారట కానీ ఈ ఎన్నిక ఏ స్థాయికి అయిందీ ఆటగాళ్ళకైనా చెప్పలేదు. జిల్లా టీముగా, రీజనల్ టీముగా అన్నది స్పష్టం కాలేదు. మళ్ళీఎప్పుడు, ఎక్కడికిరావాలి?- అని వాళ్ళు అడిగితే సరైన సమాధానం లేదట. తమఖర్చులు తామే భరించుకొని రావాలనిమాత్రం చెప్పారట. ఇదేనా గ్రామీణ క్రీడాకారులకిచ్చే ప్రోత్సాహం?

అల్లూరు —క్రీడాభిమాని

★

ఏదీ గతినాకు?

నేను 1974 మేనెలలో ఇంటర్మీడియట్ పరీక్ష వ్రాశాను. ఫలితం ఇంతదాకా ప్రకటించబడలేదు. మా ప్రిన్సిపాల్‌గారినడిగితే తనకు తెలియదు పొమ్మన్నారు. ఒక్క సంవత్సరం దాటిపోయింది. ఇంతవరకు మార్కులిస్టు రాలేదు. ఇంటర్‌బోర్డువారి నిర్లక్ష్యంవల్ల ఒక్కసంవత్సరం పోగొట్టుకున్నాను. ఇంకా ఎన్నేళ్ళుపోగొట్టుకోవాలో తెలియడంలేదు. నాగతి యింతేనా? ఎమర్జెన్సీలో ఆఫీసులన్నీ బాగా పనిచేస్తున్నాయంటున్నారే; మరి ఈ ఇంటర్మీడియెట్‌బోర్డుమాత్రం ఇట్లా వుందేం?

వెల్లంటి —ఆర్ వాసుదేవరావు

మేము-మీరు

శ్రీనాథ జయంతి

దేవర్ల చిన్ని కృష్ణయ్యగారు శ్రీనాథుని గూర్చి (అక్టోబరు 17) చెప్పినదానిలో స్వవచోవ్యాఘాతం వుందోలేదో తెలుసుకోగలిగిన పాండిత్యం నాకులేదుకాని, మీ వ్యాఖ్యాత వ్రాసినదానిలో వున్నదని తెలుసుకోగల ప్రోమత వుంది. చిన్నికృష్ణయ్యగారి అభిప్రాయాలతో ఏకీభవించకపోవచ్చు వాటిని విమర్శించవచ్చు కాని మొదటి పేజీలో ఒలకబోసినట్టు 'తెలివి' ఒలకబోయ్యటం, మొదటిపేరాకు చివరిపేరాకు అంచనాలో హస్తిమశకాంతరం వుండటం మీ పాఠకులైనవారికిగాని, చిన్నికృష్ణయ్య అభిమానులకుగాని, శ్రీనాథుని ఆరాధకులకుగాని న్యాయంగా తోచదు.

మద్రాసు -వి.ఎ.కె. రంగారావు

• • •

'నావలెబ్రతకకండి'- అన్నాడా శ్రీనాథకవిసార్వభౌముడు? ఇంతకంటె అన్యాయమైన, దారుణమైనవ్యాఖ్య వేరేవుంటుందా? రత్నాంబరాలిచ్చే వీరారెడ్డి వెళ్ళిపోయాడు; కస్తూరి ప్రసాదించేప్రభువు కన్నుమూశాడు; బంగారుగిన్నెలో భోజనం పెట్టే మంత్రి చాటుకున్నాడు; దివవెచ్చించే రాజు రాలిపోయాడు. అమహావైభవ అనుభవాలన్నీ కరిగిపోయాయి ఇంకెందుకు జీవించాలి?- అనే నిర్వేదంతో దివిజకవివరు గుండియల్ దిగ్గురనగ వెళ్ళిపోయాడు శ్రీనాథుడు అమరపురికి. ఆయన వెళ్లింది 'అమరపురికి'!

శ్రీనాథునిది విలాసజీవితం. మహారాజవలె బ్రతికాడు ఏకవీ అనుభవించలేని సుఖాలు చవిచూచాడు. కష్టాలూ పడ్డాడు. ఐతే ఆయనఅనుభవించిన సుఖాలముందు, భోగాలముందు అవిఏపాటి? తనబ్రతుకును గర్హించినాడేకాని, దుఃఖించలేదుశ్రీనాథుడు. 'నావలె బ్రతకకండి' అనే పశ్చాత్తాపం ఆయనలో ఎక్కడాలేదు. 'కాశికావిశ్వేశు' అనే పద్యంలో ఆయన వైభవజీవితం ప్రతిబింబిస్తుందేకాని, దైన్యంకాదు. ఆప్తమిత్రులు, పోషకులు మరణించినతర్వాత, ఇంకా జీవించివుండడమెందుకు? అని నిస్పృహచెందాడు; వారిమరణానికి పరితపించాడు. అంతే.

సాహిత్యోపన్యాసాలు ముందుగావ్రాసుకొస్తే ఇట్లాంటి అపభ్రంశాలు దొర్లవు.

నెల్లూరు -ఒకసాహిత్యాభిమాని

వ్యవసాయ, పారిశ్రామికాల్లో మనం ఎక్కడున్నాము?

మనం ఏడిశకు ప్రయాణమైవున్నామో మన కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం స్పష్టీకరించివాడు

ఇన్‌ఫ్లేషన్ (ద్రవ్యోల్బణం)కి పోతుందని ఆయన విశ్వాసం. ఐతే, అది పోగానే రెసెషన్ (డిప్రెషన్, డిమాండ్‌లో పెద్ద తగ్గుదల) వస్తుంది గనక జాగ్రత్తగావుండవలెనన్నాడు. వరిపాలనానమస్యలను దర్శించే నంస్థ 19వ సాంవత్సరిక సమావేశాన్ని గత వారం జరిపిందికపుకు, ద్రవ్యోల్బణ ఆర్థికసమస్యలపై గోష్టి నడిందింది. అందరి దర్శలను, సారాంశాన్ని పడి ఆ సమావేశం అవాబు చెప్పలేనా లేక ఇతర దేశాల సాయాన్ని పొందవచ్చునా? -అనే ప్రశ్న రాగలదని సూచిస్తూ, దానికి తానే జవాబు చెప్పినాడు: "ఇతర దేశాలవద్ద సహాయం పొందడం అవమానకరంకాదు. మనదేశంలో జరిగే పొదుపుమొత్తాలవలన మాత్రమే మనకు పని జరగదు. వేగం మనం ముందుకు పోవలెనంటే ఆ మొత్తాలు చాలవు."

బ్రిటిష్ పౌండుకు - మన రూపాయకు వాణిజ్యంలో పడివుండిన ముడిని విప్పడంతో మనకరెన్సీకి స్థిరత్వం, స్థిరత్వం

□□ చుండి జగన్నాథం □□

తెలియజేస్తూ, ఆర్థిక మంత్రి పైనిదెప్పిన వాక్యాలను పలికినాడు.

అయన క్లుప్తంగా తెలియజేసిన అభిప్రాయాలేమింటంటే 1) ఇన్‌ఫ్లేషన్ను తిరగదోడిన కొద్ది దేశాలలో మనదేశం ఒకటి. ఇది మన విజయపతాక. కాని డిఫ్లేట్ (డిప్రెషన్) కాకూడదు. మనవ్రగతి పారిశ్రామికంగా, వ్యావసాయికంగా, వాణిజ్య పరంగా తగ్గుముఖం పట్టరాదు. 2) ద్రవ్యోల్బణాన్ని మనం కంట్రోల్ చేసిన వెంటనే ప్రగతిలో తగ్గుముఖం సంభవించే సూచనలు కనిపించినవి. ఉల్బణం రోజుల్లో ధర తెక్కువ కావడంచేత అవసరంకంటె ఎక్కువగా వస్తువులను జనం కొంటారు. ధరలు తగ్గుతున్నవని తెలియగానే, నెమ్మదిగా కొనుక్కుందాంలే అని ప్రజలు భావిస్తారు. దీనివలన డిమాండ్ తగ్గుతుంది. పరిశ్రమలకు అపకారం కలుగుతుంది.

ఐతే, అప్పుడు, స్వయంశక్తిపై ఆధార చేకూరినవనియాడా ఆర్థిక మంత్రి ప్రసంగించాడు. మనకు 2,500 మిలియన్‌డాలర్ల పొదుపు ఉండువల్ల జరిగిందన్నాడు. ఆహారం, ఆయిల్, ఎరువులు తెప్పించుకున్నపుడు ఆ మొత్తం అదనంగా వ్యయమయ్యేది. మన చర్యవేన ఆ వ్యయం మిగిలింది.

ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికి ఆర్థిక మంత్రి నాలుగు అంశాలను పేర్కొన్నాడు: 1) పన్నులపద్ధతి 2) అప్పు, నప్పు ఇచ్చే పనులు 3) విస్తారంగా ఫేర్ ప్రైస్ షాపులద్వారా ప్రజలకు వస్తువులు అందించడం-

అయన అభిప్రాయంలో కంట్రోల్ నాజూకైన వస్తువు. దానిని సవ్యంగా వినియోగించవలెను.

పబ్లిక్ పంపిణీ బాగా జరగాలంటే, ఉత్పత్తి పెరగవలెను - అది పెరగవలెనంటే, ప్రోత్సాహాలు కొన్ని అవసరం. మేలురకం విత్తనాలు, ఎరువులు, పురుగులను తొలగించే మందులు అందింది, వాటి వినియోగంవలన లాభదాయకమైన ఫలితాలు రావలెను.

ఇంకా ఏమనుడి: '10-15 సంవత్సరాలుగా దర్శని, విస్తారమైన పబ్లిక్ పంపిణీ విధానంకోసం ప్రభుత్వంపోరాడుతున్నది. కాని, దాని ప్రయత్నం విఫలమైనది. ఏ క్రానికి వినియోగించే వస్తువులకూ, పంపిణీకి లంకె కుదరవలెను అప్పుడు ధాన్య సేకరణ బాగా జరిగి, పబ్లిక్ పంపిణీ సలక్షణంగా కొనసాగుతుంది.

'ఇంతేగాక ఉద్యోగులవల్ల పంపిణీ కాదు. సమర్థవంతమైన వ్యాపార మార్గాలోనే అది సాధ్యం.'

* * *

అదంతా వ్యవసాయం విషయం. పరిశ్రమలలో కార్మికులకు బోనస్ లోగడవలెగాక తగ్గింది వాల్లవ కాతం ఇస్తూవుంటే, కాంగ్రెస్ పొత్తులవారు తీవ్రంగా ఆక్షేపించి, ప్రదర్శించారుకూడా-కాని, ప్రధానమంత్రి ఇప్పటివరిస్థితులలో ఆ ప్రమాణం (వాల్లవ కాతం) న్యాయమని తీర్మానించి, తన అభిప్రాయాన్ని పబ్లిక్‌గా వెల్లడి చేసింది

ఇప్పుడు వ్యవసాయంలో, పారిశ్రామిక రంగంలో మన మెక్కడున్నామో తెలిసింది.

——

ఉన్నలూయు—

రంగారెడ్డిగారి పరిపాలన ఇంతవదులైపోయిందా?

ఆర్థిక, సమాదారకాశాల మంత్రి శ్రీ పిశెటి రంగారెడ్డిగారంటే యధార్థవాదికి మందిగౌరవం వ్యక్తిగతమైన స్నేహసంబంధాలతో విస్మరిన గౌరవం కాదది. ఏకాశ అప్పగించినా పటిష్టమైన పరిపాలననివ్వగలిగిన సమర్థత రంగారెడ్డిగారిలో వుంది. ముఖ్యంగా ఆయన చేతిలో సమాదారకాశాలు సజీవంగా వుంటుంది; పత్రికలతో నిత్యసంబంధాన్ని కలిగి వుంటుంది. అంతేకాదు, సమాదారకాశాల మంత్రిగా రంగారెడ్డిగారు దిన్న పత్రికలకు ఆకాశనకంగా వుంటారు

ఆయన కష్టపడి పనిచేస్తారు; కాల నిర్ణయంప్రకారం ఆఫీసుకు పోవారై పని చేస్తారు; తనక్రిందికాశలనుకూడా చకచకా పని చేయిస్తారు. పుష్కలాగ్రాశాలు, ముఖ ప్రీతి మాటలు ఆయనవద్దలేవు ఖచ్చితంగా మాట్లాడుతారు చేయతగిన పని తప్పక చేస్తారు; చేయలేనిది-చేయకూడనిది చెయ్యనని చెప్తారు. అందుకేరంగారెడ్డిగారంటే ఈ రచయితకు గౌరవభావం.

మన రాష్ట్ర సమాదారకాశ మహా సముద్రం; ఆదొక ప్రత్యేక సామ్రాజ్యం. అక్షితులకు కల్పకడువు; అలిమానాలు పంచి పెట్టి మహానంత్ర ఇంకొక విధంగా చెప్పాలంటే, ఆదొక గుప్తిదర్బారుగా వుంటుంది. అడిగినవాడికి అడిగినంత ఆదర్శంలా మెండు; పోరేవాడికి, దర్శనం చేసుకోలేనివాడికి -సున్నా. ఈ స్థితిలోవుండేది

యథార్థవాది

మన సమాదారకాశాలు. ఇప్పుడెట్లావుందో చూస్తున్నారుగదా! -కడ పంక్తిలోవున్నా ఒకేవిధమైన ఆదరణ; ప్రత్యేకాభిమానాలు, ఆదరణలు చేసేవాడు రంగారెడ్డిగారి పరిపాలనలో విశేషం అది. ఆయన డైరెక్టరుగా శ్రీమతి శ్రీరాజ్యం తోడుగావడం ఆకాశ సమర్థతను మరింతగా యినుమడింపజేస్తున్నది. ప్రకటనల పంచకమనేది దిన్న విషయం; వార్తలు, విశేషాలు, అనుబంధాలు -ప్రభుత్వ కార్యకలాపాలను వ్యాజ్యంలోకి తీసుకపోవడంలో ప్రత్యేకశ్రద్ధ వహిస్తారు రంగారెడ్డిగారు; ఆ శ్రద్ధ క్రమబద్ధంగా, విశిష్టంగా వుంటుంది. ఈ అన్ని

-కొరవ 8 వ పేజీలో

దీపావళి ఎప్పుడు?

-నాగభైరవ కోటేశ్వరరావు-

ఎపుడు నాకు దీపావళి?
ఎపుడు నాకు శోభావళి?
ఎపుడు వచ్చు వరవ్రతిత
దీపాంకుర జ్వలితావళి?

పట్టి మట్టి ప్రమిదల ము
ట్టింప – రాదు దీపావళి
వండుగ వండుగ యనుకొని
వలుక – కాదు దీపావళి

పాతపడిన సిద్ధాంతము
పగిలిపోవుటయె పర్వము–
నవ్యమైన వ్యవస్థలు
నాంది గీతమె పర్వము–

ఏటావచ్చెడి వండుగ
ఎందులకది ఒక దండగ–
తరాని కొక్కటి చాలదు
తమో నాశమును చిల్మను;

కొత్త తావులను చిమ్మెది
ఉనుమము విరియుచె వండుగ;
కార్యోన్ముఖమొనగూర్చెది
సూర్యోదయ మొక వండుగ.

జాతినిద్రలేచె నిపుడు
సితిముద్రవేసె నిపుడు
మోసకారి చేష్టలన్ని
ముగిసి విద్రమాయె నిపుడు

జడత్వమ్ము వదిలె యువత
దృఢత్వమ్ము పూనె జనత
ఇలాఇలా పురోగమన
మీ జాతికి గొప్ప మునత–

అందులకే యిది వండుగ
సంతోషం వ్యాది నిండగ
ఆనందం మది వండగ
అందులకే యిది వండుగ-

వానేలను నర్పించెది
నగకాసుర సంతతును
పట్టి చెఱల పెట్టాలి
నెట్టి ఆదర గొట్టాలి-

నాసిమను మునురుకొన్న
యట్టి తిమిర సందోహపు
గుట్టు మట్టులకు గొడ్డలి
పెట్టొక్కటి పెట్టాలి–

గుండె దొక్క ప్రబుదజేసి,
తూకిమి త్రైలముగ తోసి,
'మమతవల్లి' వెలిగించు
మహికి శాంతి కలిగించు–

అపుడు మనకు దీపావళి!
అపుడు మనకు శోభావళి!
అపుడు వచ్చు వరవ్రతిత
దీపాంకుర జ్వలితావళి!

★

కదిలేదీ కదిలించేదీ
వెలిగేదీ వెలిగించేది

కొత్తగా ఏర్పడిన దేశానికేకాదు, మనవంటి అభివృద్ధి చెందుతూవున్న దేశానికికూడా కావాలి.
వెలుగులు వెదజల్లే, యంత్రాల్ని త్రిప్పే విద్యుచ్ఛక్తి.

చీకటి నైరాశ్యానికి సంకేతం
వెలుతురు అభ్యుదయానికి చిహ్నం
అందుకే విద్యుచ్ఛక్తి ప్రగతికి కీలకం

1950 నుంచి 1970 వరకు యీ రెండు దశాబ్దాల ప్రణాళికా కాలంలోనూ విద్యుచ్ఛక్తిరంగానికి రూ 340 కోట్లు వెచ్చించడం జరిగింది. ఈ కాలంలో కొత్తగూడెం థర్మల్ కేంద్రం, రామగుండం థర్మల్ కేంద్రం 'ఎ' విభాగం, ఎగువ సీలేరు ప్రాజక్టు, మాచ్‌ఖండ్ ప్రాజక్టు, తుంగభద్ర-హంపి కేంద్రం, నిజాంసాగర్ కేంద్రాలు పూర్తిచేయడం జరిగింది. 1950 ప్రారంభంలో కేవలం 200 గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి సౌకర్యం వుండేది, 1970 నాటికి 8,300 గ్రామాలకు ఆ సౌకర్యం లభించింది.

ఐదవ పణాళికకింద రాష్ట్రం కేటాయింపు రూ, 1,105 కోట్లలో విద్యుచ్ఛక్తికి రూ. 413 కోట్లు కేటాయించారు.

సమాచార, పౌర సంబంధశాఖ, హైదరాబాదు.

DIPR No. 17/75-76, Letter No 746/C3/Advt C3/75/ Dt. 25-9-75

మిరపకు సస్యరక్షణ పథకం

నెల్లూరుజిల్లాలో మిరప ఒక ముఖ్యమయిన వాణిజ్యపంట. రాపూరు, ఆత్మకూరు, గూడూరు, సూళ్ళూరుపేట, కావలి, నెల్లూరుతాలూకాలలో అతి ముమ్మరముగా సేద్యపునీటివనరుల క్రింద మిర్చి సాగుచేయబడుతున్నది. పై పైరులో అనేక రకాలు చలామణిలో వున్నవి. రకరకాల రసాయనిక ఎరువులుకూడా 4 లేక 5 దఫాలుగా వేసి మంచి ఫలితము పొందుతున్నారు. రసాయనిక ఎరువుల వలెనే సస్యరక్షణకూడా నారుమళ్ళనుండి పంట కడపటి కోత వరకూ చాలా ముఖ్యము. కనుక ఒక క్రమపద్ధతి ననుసరించి పైరుపై వచ్చు పురుగులను, తెగుళ్లను అరికట్టుట ఎంతైనా అవసరము. ఈ దిగువ సదరు సస్యరక్షణ పద్ధతిని పొందుపరుస్తున్నాము. ప్రత్యేక సందర్భములలో సమీపమునవున్న వ్యవసాయశాఖోద్యోగిని సంప్రదించి ఉచితసలహా పొందటము మంచిది.

శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యం
(జిల్లా సస్యరక్షణాధికారి)

ముడత, ఆకతిను పురుగులు, పిండి పురుగులు, కాయతొలుచు పురుగులు, కుళ్ళు రోగము, బూడిదరోగము, కొమ్మకాయకుళ్ళు-మనజిల్లాలో మిరపను ఆశించు ముఖ్యమైన పురుగులు, శిలీంద్రములు ఇవి. ఇటీవల పూత పిందె రాలడం కూడా ఎక్కువగా వుంటున్నది.

నారుమళ్లు: సస్యరక్షణ

నారుపోసిన పదివన్నెండు రోజులకు, మరియు నారు నాటుటకు రెండు రోజుల ముందు దిగువ కనుపరచిన విధంగా మందులు పిచికారి చేయాలి—


బిహెచ్ సి. 50 శాతం 1 కిలో, బ్లైటాక్స్ 500 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. లేదా- రోగార్ కాని, మెటాసిస్టాక్స్ కాని 250 మి. లీ., 500 గ్రాముల బ్లైటాక్స్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారిచేయవచ్చును. ఈ మందు ప్రమాణం ఒక ఎకరానికని గమనించాలి.

నాటిన తర్వాత సస్యరక్షణ పథకం

మిరప నాటిన తరువాత ఈ క్రింది సస్యరక్షణ విధానాన్ని అనుసరించాలి.

25వ రోజు: ముడతకు-రోగార్ 250 మి. లీ. లేక డిమెక్రాన్ 100 మి. లీ, మెటసిస్టాక్స్ 250 మి. లీ. లేక సిమిత్

-కొరవ 8 వ పేజీలో





'రామాయణ ప్రశస్తి' సభలో సన్మానితుడు మానాప్రగడ శేషశాయి, సభాధ్యక్షుడు మోదర్తి రామకృష్ణయ్య, సన్మానకర్త దుగ్గిరెడ్డి వెంకటరమణయ్య

యజుర్వేద సుందర పరివర్తన రూపమే రామాయణం

వర్ధమానసమాజ యాజమాన్యాన 19 తేదీ టౌనుహాల్లో 'రామాయణప్రశస్తి'. సన్మానితుడు-విజయనగరం సంస్కృతకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మానాప్రగడ శేషశాయి.

"విన్నంతసేపు, చదివినంతసేపు శ్రావ్యంగావుండి; తర్వాత ఏమీ మిగలకుండా పోయేది సంగీతమూ కాదు, సాహిత్యమూకాదు" -అన్నారు శేషశాయి. ఆ లెక్కన శేషశాయిగారిది ఉపన్యాసమూ కాదు!

శేషశాయి గట్టి పండితుడు; సంస్కృతాంధ్రభాషల్లో నిష్ణాతుడు; అమోఘమైన ధారాశుద్ధి గలవాడు; సభారంజకంగా ప్రసంగించగలడిట్టి కానీ చిక్కెక్కడంటే, అది పామర జనరంజకమైనంతగా పండిత జనామోదకరంగా లేక పోయింది. ఆ ఉపన్యాసంలోంచి ఒక్కొక్కగింజా ఏరుకోవాలి. అట్లా ఏరుకొంటే-

"వాల్మీకి రచన ఒక మధుకుల్య. అది నిత్య పవిత్రమైనది. సామాన్య సంస్కృత పరిజ్ఞానంవుంటే చాలు- వాల్మీకి రచన నర్థం చేసుకోగలం. జనజీవనానికి స్ఫూర్తి నీయంగా వుంటుందాయన సంస్కృతం మన అదృష్టంకొద్దీ ఆయన భారతదేశంలో జన్మించాడు.

నెల్లూరులో రామాయణ ప్రశస్తి

"రామాయణంలో వేదేతరమైనదేదీ లేదు. త్రయీవిద్యంతా రామాయణంలో వుందంటారు. త్రయీ విద్య భారతీయులకు గుప్తధనం.

"యజుర్వేద సుందర పరివర్తన రూపమే రామాయణం. 'ఇషేత్వా' అనే పదంతో మొదలవుతుంది యజుర్వేదం.

—కొరవ 8వ పేజీలో

గుంటూరులో తూము పాపయ్య భార్య సహగమనం!

మూడోసారి పటదువ ముఠాకు చెందిన చీకిరాలగుంట అనే శ్రోత్రియం గ్రామాన్ని దేవగూడూరు ముఠాకు చెందిన పాలేటిపంచు అనే శ్రోత్రియం గ్రామాన్ని, చెల్లించవలసిన బాకీ మొత్తాలు చెల్లించి జప్తు విడిపించాను. మొదటి దానిని వేములపాటి శ్రద్ధన్న ద్వారాను, రెండోది మంచెళ్ళ రామకృష్ణమ్మ ద్వారాను పరిష్కారం చేయించి, వీరి రెండు కుటుంబాలవారు ఆయా గ్రామాల మూడోవంతు భూమిని అనుభవించేట్టుగా ఏర్పాటుచేశాను. నాలుగోది ఈ విధంగా నేను సంపాదించిన భూమి బద్దెపూడి ముఠా కంచరగుంట శ్రోత్రియం గ్రామానికి చెందిన భూమి. ఇందులో మూడోవంతుభూమి నేను సంపాదించాను చెల్లించవలసిన పన్ను చెల్లించక పోవడంతో ఈ శ్రోత్రియం గ్రామంకూడా జప్తులో వుండటంవల్ల, నేనాబాకీ చెల్లించి విడుదల పొందించాను. నాకు చెందిన మూడోవంతు భూమికిగాను సర్కారువారికి సంవత్సరానికి నేను రు 85ల పన్ను చెల్లించాలి. ఈ భూమి 50 గొర్రులు.

ఈ విధంగా నేను భూమి సంపాదించిన ఐదో ప్రయత్నమూ, చివరి ప్రయత్నమూ ఇది. పైన పేర్కొన్న ఆస్తి వివరాలు, శ్రోత్రియం గ్రామపు భూములు వగైరాలన్నీ

వెన్నెలకంటి సుబ్బారావు జీవయాత్రా చరిత్ర
— అనువాదం —
డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు

టీకే స్టాంపు పేపర్లమీద కల్పితమైన దస్తావేజులు వ్రాయించడం జరిగింది. కోడూరు కంద్రిక, అనంతసాగరం, కంచరగుంటల భూములు, శ్రోత్రియం భూములు నా పేరు

—కొరవ 10 వ పేజీలో

బ్యాంకుల కొత్తశాఖలు

వాకాడు సంస్థలకు ఆంధ్రాబ్యాంకు 25 వేలు విరాళం!

బ్యాంకుల చరిత్రలో విప్లవాత్మకమైన దృక్పథం వచ్చినట్లే- అప్పుల మంజూరు లోనేకాదు; శాఖల విస్తరణలోకూడా! ఇది వరకు బ్యాంకులకు పెద్ద పట్టణాలే స్థావరాలు. జిల్లాలో పూర్వం నెల్లూరులోతప్ప, తాలూకా కేంద్రాల్లో నైనా బ్యాంకు శాఖ ఉండేవా? ఈనాడు చిన్నచిన్న పల్లెలకు కూడా బ్యాంకుశాఖలు, అందునా కరడు కట్టిన సాంప్రదాయకపు బ్యాంకు అనుకునే స్టేట్‌బ్యాంక్ శాఖలు సైతం, విస్తరిస్తున్నాయి. జిల్లాలో స్టేట్‌బ్యాంక్‌శాఖలే 15 వున్నాయి; ఈ సంవత్సరాంతంలోగా మరో రెండు మూడు రాబోతున్నాయి. స్టేట్‌బ్యాంకితో పోల్చితే చిన్నది, జాతీయంకానిది, తెలుగు వారి సొంతది అయిన ఆంధ్రాబ్యాంకి శాఖలు జిల్లాలో 9 వున్నాయి. సిండికేట్ బ్యాంకివంటి ఇతర బ్యాంకుల సంగతి సరే సరేననుకోండి! ఇదంతా దేశప్రగతికి నిస్సందేహంగా కొండగుర్తుగా కనపడుతున్న సాదృశ్యం.

ఆంధ్రాబ్యాంకు ఇంకొక అడుగుముందు కేసిందే మోనని పిస్తుంది. డైరెక్టర్ల బోర్డు మీటింగు అనేది ఇంతవరకు నగరాల్లో తప్ప పట్టణాల్లోకూడా జరగలేదేమో! అటువంటిది మొన్న 25 తేదీ ఆంధ్రాబ్యాంకు డైరెక్టర్లబోర్డు సమావేశం వాకాడువంటి మారుమూల గ్రామంలో జరగడం ముందడుగేకాదు, విశేషంకూడా! బ్యాంకులు, వాటి నిర్వాహకుల దృక్పథంలో వచ్చిన మార్పుకు ఇదొక నిదర్శనం.

శాఖల విస్తరణలో జిల్లాలో స్టేట్ బ్యాంక్, ఆంధ్రా బ్యాంకిలు నువ్వా నేనా అంటున్నాయి, నిన్ననేడు! గతవారంలో స్టేట్‌బ్యాంకి బ్రాంచి ఒకటి, ఆంధ్రాబ్యాంకి బ్రాంచి ఒకటి ప్రారంభించబడినాయి.

23 తేది తోటపల్లిగూడూరులో స్టేట్ బ్యాంకి శాఖకు కలెక్టరు శ్రీ సి. అర్జునరావు ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవం అంటే రిబ్బన్ కత్తిరింపే! ఈ కత్తిరింపుల

జిల్లావార్తలు

పాతపద్ధతిని మనవాళ్ళు వదిలిపెట్టడం లేదు! ఇది 15 వ బ్రాంచి. తోటపల్లి గూడూరులో పాడుబడిన సమితి భవనానికి భోగం వచ్చింది; ఈ బ్రాంచి అక్కడే నెలకొల్పబడింది.

నెల్లూరు స్టేట్‌బ్యాంకి మేనేజరు శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం స్వాగతం పలుకుతూ, మిగులు ధనాన్ని స్టేట్‌బ్యాంకిలో డిపాజిట్ చేయవలసిందిగా రైతులకు విజ్ఞప్తి చేశారు. సభాధ్యక్షుడు, కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ప్రెసిడెంటు శ్రీ ఆనం భక్తవత్సలు రెడ్డి మాట్లాడుతూ సన్నకారుకి, ముఖ్యంగా హరిజనులకు సహాయపడవలసిందిగా బ్యాంకుకు విజ్ఞప్తి చేశారు. అందరికీ ఇదొక అలవాటైన పాటైపోయింది! అక్కడ పోలిస్‌స్టేషన్ నెలకొల్పవలసిందని, తాను భవనవసతి కల్పించగలననికూడా శ్రీ భక్తవత్సలురెడ్డి చెప్పారు. బ్యాంకులిచ్చే ఋణాలను లాభదాయకంగా వినియోగించుకోవలసిందిగా కలెక్టరు కోరారు.

స్టేట్‌బ్యాంకిఏరియా సూపరింటెండెంటు శ్రీ వి. వి. రమణ నెల్లూరు, చిత్తూరు జిల్లాలు హైదరాబాదు సర్కిల్‌కు మారిన తర్వాత జరిగిన అభివృద్ధిని వివరించారు. స్టేట్‌బ్యాంకి టవున్ బ్రాంచి మేనేజరు శ్రీ ఎ. శ్రీనివాసులు తీసుకున్న అప్పులు సకాలంలో తిరిగి చెల్లించండి మహాశయులారా అంటూ విజ్ఞప్తి చేశారు. బ్యాంకు-ఋణగ్రహీత మధ్య దళారులవసరంలేదని, రైతులు నేరుగా రావచ్చునని చెప్పారు.

తోటపల్లిగూడూరు బ్రాంచి మేనేజరు శ్రీ ఆర్. రామప్రసాదరావు వందనాలతో కార్యక్రమం కన్నులపండుగగా పరిసమాప్తమైంది.

• • •

25 తేది వాకాడులో ఆంధ్రాబ్యాంకు శాఖను పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. జిల్లాలో ఇది ఆంధ్రాబ్యాంకుశాఖల్లో తొమ్మిదవది.

బ్యాంక్ చైర్మన్ శ్రీ కె. కె. నారాయణ్ ప్రసంగిస్తూ ఇది బ్యాంకి 392 వ బ్రాంచి అని, వీటిలో 49 ఇతర రాష్ట్రాలలో వున్నాయని, 283 శాఖలు గ్రామాల్లో వున్నాయనిచెప్పారు. ఆంధ్రాబ్యాంకి సన్నకారు, మధ్యతరగతి రైతులకు 17 కోట్ల రూపాయలు ఋణాలు యిచ్చిందన్నారు.

శ్రీ బాలకృష్ణారెడ్డి-కలవారు హెచ్చుమంది డిపాజిట్లు చేయాలని విజ్ఞప్తిచేశారు. బ్యాంకిశాఖను వాకాడుకు రప్పించిన శ్రీ జనార్దనరెడ్డి వాకాడులో పెక్కుమంది ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, వృత్తిదార్లు వున్నారని, వారి నైపుణ్యాన్ని పెంపొందించుకొనుటకు బ్యాంకు అప్పులివ్వాలని కోరారు. కొత్తపాళెం, మల్లాం, చెన్నూరు గ్రామాల్లో కూడా ఆంధ్రబ్యాంకి బ్రాంచిలు నెలకొల్పాలని జనార్దనరెడ్డి విజ్ఞప్తిచేశారు.

అసిస్టెంటు జనరల్ మేనేజరు శ్రీ ఎస్. నాగరాజన్ వాకాడు బ్రాంచి మేనేజరు శ్రీ సి. హెచ్. రాధాకృష్ణమూర్తిని పరిచయం చేయగా; అసిస్టెంటు జనరల్ మేనేజరు శ్రీ డి. ఎస్. శర్మ వందన సమర్పణం చేశారు.

• • •

అరోజే వాకాడులో ఆంధ్రా బ్యాంకు

—కొరవ 11వ పేజీలో

మాటకచేరి

ఆంధ్రదీపిక- మరికొన్ని విశేషాలు

'నూట ఇరవై ఐదేళ్ళనాటి తెలుగు నిఘంటువు: మరొక ' ఆంధ్రదీపిక ''- అంటూ రెండన్నరకాలంక్రితం ఈ శీర్షిక చేసిన పాతపుస్తక పరిచయం కొన్ని దుమారం లేపినట్లే ఉంది. అయితర్వాత ఈ శీర్షిక గైరుహాజరైపోవడంవల్ల 'ఆంధ్రదీపిక'ను గూర్చి చెప్పకోవల్సిన కొరవా సరవ సంగతులన్నీ మిగిలుండిపోయాయి ముఖపత్రం, పీఠిక వగైరాలన్నైనే పరిశీలించాం కానీ, నిఘంటువు లోపలి సరుకును సమగ్రంగా పట్టిచూసే అవకాశం లేకపోయింది.

నిడుదవోలు వెంకటరావుగారు ఆ నిఘంటువు చుండూరి రంగనాయకులు శ్రేష్ఠిది కానే కాదు పొమ్మంటున్నారు. సెప్టెంబరు 5తేది 'జమీన్‌రైతు'లో వెంకటరావు గారిట్లారాశారు-''ఆంధ్రదీపిక కర్త చుండూరి రంగనాయకులు శ్రేష్ఠి కాదు; మామిడి వెంకయ్య ఆంధ్రదీపికనే చుండూరి రంగనాయకులు శ్రేష్ఠి తనదిగా ముద్రించుకున్నాడు.''

ఇదే నిజమైతే ఈ రెండుశతాబ్దాల్లో దీన్నిమించిన ఫోర్జరీ, సారస్వత చౌర్యం మరొకటుండబోదు. సెట్టి లక్ష్మీనరసింహం గారి 'మారీచివరిణయ' కూటకరణాన్ని ఇది అవలీలగా తలదన్నేట్టుందన్నమాట! ఏమైనా, దీనివిషయమై నిడుదవోలువారు స్వోపపత్తికంగా రాస్తానన్నవ్యాసం ఇంకా రాలేదుగనుక, ఇప్పుడప్పుడేఇదమిత్థమని మనం చెప్పకోడం సబబుకాదు

ఐతే ఒకసందేహం-మామిడి వెంకయ్య 'ఆంధ్రదీపిక' 1816 లోనే తయారైనా, ముద్రణకు నోచుకొన్నది 1848లోనే అని పలువురు రాశారు. చుండూరి రంగనాయకులుశ్రేష్ఠి 'ఆంధ్రదీపిక' ప్రథమముద్రణ- ''శాలివాహన శకాబ్దములు ౧౭౭౦కి సరియైన కీలకనామ సంవత్సర చైత్రశుద్ధ పూర్ణిమా సోమవాసరమునాడు''. దీన్ని 1849గా లెక్కగట్టాడీ లంటున్నా కానీ అది తప్పు; కీలకనామ సంవత్సరం క్రీ. శ. 1848 అవుతుంది - ఇది ఒకానొక పండాంగం పండితుడు సెలవిచ్చాడు. సరే, అలెక్కనే తీసుకొందాం. అంటే, సరిగ్గా మామిడి వెంకయ్య 'ఆంధ్రదీపిక' ప్రచురింపబడిన సంవత్సరమే ఈ చుండూరి వారి దీపికకూడా వెలుగులోకి వచ్చిందన్నమాట. ఒకేసారి, ఒకేపేరుతో రెండు నిఘంటువులు వెల్వడటం కేవలం

'గోపి'

అపూర్వం మాత్రమేకాదు, అనుమానాస్పదంగాకూడా ఉందికదా? మామిడివెంకయ్య నుంచి ఆంధ్రదీపిక ప్రచురణహక్కుపొంద దానికి మద్రాసుప్రభుత్వ:తీవ్రప్రయత్నాలు చేసి, కడకు వెయ్యివరహాలిచ్చి హక్కులు కొన్నదని చరిత్రకారులంటున్నారు. ఈ ప్రయత్నాలు, లావాదేవీలు చుండూరి రంగనాయకులు శ్రేష్ఠికి తెలిసివుండకపోవు కదా? ఆయన ఎవరో వరాయివాడైతేసరే. కానీ సాక్షాత్తూ 'చెన్నపురి గవర్మెంటువారి కచ్చేరిలో ద్రవిడ మహారాష్ట్ర మళయాళాది భాషలకు వైరాసికు'డుగా వుంటుండేవాడాయె! కాబట్టి ఫోర్ట్‌సెంట్ జార్జి కాలేజి లైబ్రరీలోని మామిడి వెంకయ్య 'ఆంధ్రదీపిక' వ్రాతప్రతి ఆయనకు బాగా అందుబాటులో వుండి వుండాలని ఊహించడం తప్పుకాదు. మరి దీన్నిబట్టి ఈ రెండు నిఘంటువుల వెనుక ఏదైనా కథాకమామీషు జరిగిందా అని అనుమానించడమూ సహజమే!

—కొరవ 11 వ పేజీలో

రైతు మహాశయులకు
దీపావళి శుభాకాంక్షలు

ఫోర్డు - 300 - 46.7 H.P.

ట్రాక్టర్లు మరియు విడిభాగములు కోరినవెంటనే ఇవ్వగలమని తెలియజేయుటకు సంతసించుచున్నాము.

ఎస్కార్టు - 335 - 35 H.P.

వాటర్ కూలింగ్, హైడ్రాలిక్ డెప్త్ అండ్ డ్రాఫ్టు కంట్రోలు, ఉక్సన్ ఇంజను అమర్చినది. గంటకు 2.5 లీటర్లు ఆయిల్ ఖర్చుమాత్రమే. ట్రాక్టర్లు మరియు విడిభాగములు కోరిన వెంటనే అందివ్వగలమని తెలియజేయుటకు సంతసించుచున్నాము.


రాజదూత్ మోటర్ సైకిళ్లు

మినీ కార్బురేటర్లు అమర్చి, లీటరుకు 40 కి. మీ. నుండి 45 కి. మీ. నడుచునట్టిని కొరిన వెనువెంటనే మీ కందివ్వగలమని తెలియజేయుటకు సంతసించుచున్నాము.

వివరములకు :

M/s. గోల్డ్‌ఫీల్డ్స్

నెం. 6, ఓల్డ్ పోస్టాఫీసురోడ్డు,
నెల్లూరు-3.



నెల్లూరు ముచ్చట్లు

విహర్మకుడు

వర్షం

26, 27, 28 తేదులలో జిల్లాపా ప్తంగా భారీవర్షం కురిసింది. 27తేది మరీఎక్కువ ఆ మూడురోజులలో వివిధ తాలూకా కేంద్రాలలో వర్షపాతం వివరం:

(మిల్లీమీటర్లలో)

కేంద్రం	26 తేది	27 తేది	28 తేది	మొత్తం
నెల్లూరు	19.2	196 4	23.9	239.5
ఆత్మకూరు	—	112 0	51 0	163 0
రాపూరు	15.0	106.0	80.0	201.0
గూడూరు	89 0	117 4	17 8	224 2
వెంకటగిరి	25 2	102 2	75 4	202.8
సూ. పేట	21.2	82 0	18 8	122 0
కావలి	22 2	164.0	155 9	342.1
కోవూరు	36.0	150.0	19 0	205 0
ఉదయగిరి	4.8	105.5	49.0	159 3

వర్షపాతాన్ని వదన్లలోకి మార్చుకుంటే ఆ మూడు రోజుల నెల్లూరులో 9½, ఆత్మకూరులో 6½, రాపూరులో 8, గూడూరులో 9, వెంకటగిరిలో 8, సూళ్ళూరు పేటలో 5, కావలిలో 14, కోవూరులో 8, ఉదయగిరిలో 6 వదున్లు కురిసిందన్న మాట.

అక్టోబరు 1 తేది నుండి 28 తేది వరకు వివిధ తాలూకా కేంద్రాలలో వర్షపాతం:

నెల్లూరు	517 మి మీ	(20½ వదున్లు)	
ఆత్మకూరు	384	,,	(15 ,,)
రాపూరు	333	,,	(13 ,,)
గూడూరు	389	,,	(15½ ,,)
వెంకటగిరి	248	,,	(10 ,,)
సూళ్ళూరుపేట	309	,,	(12 ,,)
కావలి	698	,,	(28 ,,)
కోవూరు	482	,,	(19 ,,)
ఉదయగిరి	336	,,	(13½ ,,)

జిల్లాలో కెల్లా ఈ సారి కావలిది అగ్రతాంబూలం. పదేళ్ళ యిటీవల ఇంతవర్షం లేదంటున్నారు.

ఈ వర్షంవల్ల ముదురు మొక్కజొన్నకు పైరుకు మేలు; లేతకునష్టం పొగాకుకు కూడా నష్టం అంటున్నారు. కావలితాలూకా లోని అదిమూర్తిపురం, కృష్ణాపాడు చెరువులు తెగాయట; తక్కిన చెరువులన్నీ నిండాయట. ఉదయగిరితాలూకా వర్రవాడ చెరువు తెగి నీరు గ్రామంలోకి ప్రవేశించినట్లు,పది ఎకరాల మిర్చి తోటలు నష్టమైనట్లు వార్త.

పెన్నానది 28తేది 20 అడుగుల వరకు పొంగి, ఈ రోజు 16 అడుగులకు తగ్గింది.

ఈ రోజు (31 తేది) ఉ. 11 నుండి నెల్లూరులో వర్షం కురుస్తున్నది.

గుప్తసంపద-ఆదాయాలు

గుప్తసంపద, ఆదాయాలు బహిరంగా వెల్లడించి, ధనవంతులు దొరలుగా తిరిగే అవకాశాన్ని కల్గించుటకు ప్రభుత్వం ఒకవకకాన్ని ప్రకటించింది. ఈ విధంగా బహిరంగా వెల్లడించడానికి డిసెంబరు 31 తేది ఆఖరుదినంగా నిర్ణయించబడింది. దీకటిధనాన్ని, గుప్త ఆదాయాలను తమకు తాముగా వెల్లడిస్తే, వన్నుకు సంబంధించి కొన్ని సౌకర్యాలేకాక, ప్రాసిక్యూషను శిక్షల బెడద లేకుండా పోతుంది; 'నల్ల' స్వాములు 'తెల్ల' స్వాములుగా నిర్భయంగా హాయిగా కంటినిండా నిద్రపోయే అవకాశముంటుంది.

ఈ వెల్లడింపు విషయంలో ఏదైనా సమాచారము, సహాయము కావాలనుకుంటే నెల్లూరులోవుండే ఇన్కంటాక్సు ఇన్స్పెక్టింగ్ అసిస్టెంటు కమీషనరు, ఇన్కంటాక్సు ఆఫీసర్లనుండికాని; హైదరాబాద్ ఇన్కంటాక్సు కమీషనర్ ఆఫీసులో (ఎ. బి. ఆర్. ఎస్టేట్, జవహర్లాల్ నెహ్రూరోడ్, హైదరాబాదు) వుండే పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరునుండికాని పొందవచ్చును. ఈ వెల్లడింపుకు కావలసిన ఫారాలు నెల్లూరు అసిస్టెంటు కమీషనరు నుండికాని, హైదరాబాదు - పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరునుండికాని పొందవచ్చు

ఆఖరు క్షణంవరకూ మీనమేషాలు లెక్కిస్తూ కూర్చోకుండా, ఇన్కంటాక్సు వాళ్ళను కలుసుకొని, నల్లధనాన్ని తెల్లధనం చేసుకొని దర్జాగా కాలుమీద కాలేసుకుని కూర్చోవడం మంచిదికదా!

ముత్తుకూరు ఇన్కంటాక్సు దాడి!

ముత్తుకూరులోని ఒక సంపన్నురాలి ఇంటిమీద నెల్లూరు ఇన్కంటాక్సు ఆఫీసరు శ్రీ ఎస్. రామచంద్రరావు వగైరాలు 29 తేది దాడిచేసి, ఆమె 5 లక్షల రూపాయల విలువగలిగిన ఆస్తి-సంపద కలిగి వున్నట్లు కనుగొన్నారట. [illegible] వ్యాపారము ఉప్పుకొటార్లు, పశ్లాలు - వగైరా మార్గాలలో ఆమెకు వరుంబడి వున్నదట. బ్యాంకులలో డబ్బుకూడా వున్నదట. ఇన్ని దామెన ఇన్కంటాక్సు, వెల్త్టాక్సు, స్వనసాము సంపదవన్ను విధింపబడుతాయి

ఇన్కంటాక్సువాళ్ళు ఆ సంపన్నురాలి పేరు వెల్లడించలేదుకాని; మాకు తెలుస్తున్న దానినిబట్టి ఆమె శ్రీమతి ఈదూరు ఈశ్వరమ్మగా వున్నట్లుంది. ఆమె ముత్తుకూరు హైస్కూలు దాత.

దాడులు జరపాల్సేకాని, శోధించాల్సే కాని పల్లెల్లో ఎందరు ఈశ్వరమ్మలు దొరకరు? ఎందరు వడ్డీవ్యాపారులు బయటపడరు?

ఒకే జోనువల్ల ఉపయోగమా?

నవంబరు 7 తేది నుండి రాష్ట్రాన్నంతటిని ఒకే ఆహారమండలం కావించింది ఆంధ్ర ప్రభుత్వం. అంటే ధాన్యం, బియ్యం రాష్ట్రంలో ఎక్కడికైనా స్వేచ్ఛగా తీసుకొని పోవచ్చన్నమాట. రాష్ట్ర సరిహద్దులలో వున్న చెక్పోస్టులు తప్ప, తక్కినవన్నీ తీసివేయబడతాయి.

ముఖ్యమంత్రి వెంగళరావుగారి వాస్తవిక దృష్టికి శ్లాఘ్యమైన నిర్ణయానికి యిది ఒక నిదర్శనం - కాని ఈ సౌకర్యం వాస్తవంగా ప్రజల అనుభవానికి రానిస్తారా అనేది సందేహం. కాగితంమీద ఒకజోనుగా వుంటుందికాని, ఆచరణలోమాత్రం అన్ని దిగ్బంధాలు అట్లనే వుంటాయి! ఒకజిల్లాలో పల్లెటూరు నుండి పట్నానికి స్వంత వుపయోగానికి బిడ్డెడు బియ్యం తెచ్చుకున్నా పట్టుకుంటారు అధికారులు. స్వంతపొలంలో పండిన బియ్యం, పట్నంగరిత్యాలో వైద్యంనిమిత్తమో యితరదొట్ల వున్న తనవారికీలను పంపుకోవాలన్నా సాధ్యంకానీరు అధికార్లు. అటువంటి అధికార్లు ఇప్పుడుమాత్రం ప్రభుత్వం కల్పించిన ఈ సౌకర్యాన్ని



10 తరగతి పరీక్షల్లో ఫస్టు

హెడ్క్వార్టర్సు హాస్పిటల్ డాక్టరు శ్రీ ఎం. యానాదినాయుడు కుమార్తె, సైంట్ జోసఫ్స్ హైస్కూలు విద్యార్థిని కుమారి ఎం. ఎల్. నాగజ్యోతి మొన్న ఏప్రిల్లో జరిగిన 10 తరగతి పరీక్షల్లో బాలికల ప్రథమురాలుగా వచ్చింది. ఈమె 600 లకుగాను 485 మార్కులు వచ్చాయి. బహుశా జిల్లా మొత్తంమ్మీదకూడా ఈమెదే ప్రథమస్థానం కావచ్చు. హెడ్మాస్టర్లు వివరాలందజేస్తేకదా ఖచ్చితంగా తెలిసేది?

కుమారి నాగజ్యోతికి 25 తేది నెల్లూరు లియోక్లబ్ అవార్డు బహూకరించింది. ఈ చిరంజీవికి మా అభినందనలు

ప్రజలను అనుభవింపనిస్తారా? ధాన్యం, బియ్యం రాష్ట్రం దాటిపోకుండా [illegible] చర్యలు తీసుకోవలసిందే; దొంగ వ్యాపారాన్ని అరికట్టవలసిందే; కాని పిడుగుకు బియ్యానికి ఒకేమంత్రం ప్రయోగిస్తే ఎట్లా?

రాష్ట్రమంతటిని ఒకజోను చేసినందువల్ల ధాన్యంధరలు ఆకాశానికి పోతాయనే ఆశలేదు. ఇతర జిల్లాలలోకూడా బియ్యం ధరలు నెల్లూరుకంటే పెద్దగా ఎక్కువలేవు కాబట్టి, సర్కార్ జిల్లాలలో పంటవచ్చింది కాబట్టి, ఇతరచోట్ల మనబియ్యానికి ఎక్కువ ధర పుండకపోవచ్చు. అయినా ధాన్యం మార్కెట్లో కదలిక వుంటుంది; ధరలు పాతాళానికి పోకుండావుంటాయి. అంతవరకైనా నెల్లూరు రైతుకు లాభమేగదా!

బి. ఇడి. సీట్ల రద్దీ-అన్నీ రిజర్వేషన్లే!

ఈ సంవత్సరం బి. ఇడి. సీట్లకు విపరీతమైన తొక్కిడిగావుంది. ట్రెయినింగ్ కాలేజి ఆవరణం వివిధజిల్లాల అభ్యర్థులతో కిటకిటలాడిపోయింది. ఉన్నది 200 సీట్లు; వచ్చిన దరఖాస్తులు 1400!

మొదటొక మెరిట్లిస్టు వేశారు- 200 మందికి. మరొక 200 మందిని వెయిటింగ్ లిస్టులో పడవేశారు. మొదటిలిస్టులో 49 పేర్లు వచ్చాయట. అవి మెయిట్ గలిస్టు (దీన్నే వరలదాలిస్టంటారట) [illegible] వచ్చాయి. అంటే హెచ్చు తక్కువ 1100 మంది నిరాశోపహతులై వెనక్కు వెళ్ళి పోయారన్నమాట!

సీట్ల పంపకంలో ప్రిన్సిపాల్ శ్రీ సూర్యనారాయణమూర్తి ఖచ్చితంగానే వ్యవహరించినట్లున్నారు. అందులో పెద్దగా లోపాలెందాల్సిందేమీలేద కానీ, అసలు సీట్లు కేటాయింపే అన్యాయంగావుంది. 200 సీట్లలో దాదాపు 180 రిజర్వేషన్ల క్రింద పోయాయి; హరిజన గిరిజనాది బలహీన వర్గాల వారికే దక్కినాయి. లెక్కలు, ఫిజికల్ సైన్సెసుకాళల్లో మాత్రం, ఆ వర్గాల వారు ఎక్కువగా లేకపోవడంవల్ల, ఇతరకులాలవారికి కొద్దిగా అవకాశాలుండినాయి

బలహీనవర్గాలవారికి హెచ్చుగా అవకాశాలివ్వాల్సిందే; ప్రత్యేకతతో పరిగణించాల్సిందే కానీ యింత విపరీతమా? ముస్సైం మనీషనం పంతులు వారికి పంచేస్తే మిగతావారి గతేంకావాలి? వాళ్లూ చదువుకోవాలా? వాళ్ళూ ఉద్యోగాలుచేసుకొని పొట్టగడుపుకోవాలా? ఒకప్పుడు 'హీన' కులాల్లో పుట్టడమే నేరంగావుండేది, ఇప్పుడు 'ఉన్నత' కులాల్లో పుట్టడం నేరమైపోయింది!

'ఉన్నత' కులాల్లోకూడా దరిద్రులున్నారు; కష్టదరిద్రులున్నారు. వెనుకబడినవాళ్ళున్నారు-కనీసం ఈ సీట్ల విషయంలోనైనా-కుల ప్రాతిపదికమీద కాకుండా ఆర్థికస్థితిని బట్టి యిస్తే బాగుంటుందేమో! పోనీ చెరిసగం పంచిపెట్టినా ఇంత అలజడి వుండదు.

గత సంవత్సరం ప్రిన్సిపాల్ శ్రీ వెంకటస్వామి ఉదారంగా 30 సీట్లుకాబోలు తెచ్చి, కొంత సర్దుబాటుచేశారు. ఈసారి ఆ ప్రయత్నమే వున్నట్లులేదు ఎందువల్లనో?

బదిలీ

మిల్కు ప్రాజెక్టు మేనేజరు శ్రీ బి సుబ్బారావు అనంతపురం కరవు ప్రాజెక్టుకు, అంటే మన హెచ్. కె. బాబుగారి శాఖకు మార్చబడినారు. వారు గుజరాత్ లోని ఆనంద్లో సహకార పాలసరఫరా ప్రాజెక్టులో శిక్షణపొంది, తర్వాత అనంతపురంలో చేరుతారు.

సుబ్బారావుగారు శ్రమించి పనిచేసే మంచి అధికారి; నెల్లూరు పాలసరఫరాను, కొనుగోలును విస్తరింపజేసి, ఉత్పత్తిదార్లకు వినియోగదార్లకు వుపకారంచేసిన వ్యక్తి

సుబ్బారావుగారిస్థానంలోప్రాజెక్టులోనే పనిచేస్తున్న శ్రీ పి ఎస్. ప్రసాదరావుగారే మేనేజరుగా తాత్కాలికంగా చార్జి తీసుకున్నారు. ప్రసాదరావుగారూ ఖచ్చితమైన వుద్యోగి.

సహకారులకు తర్ఫీదు

ఎరువులు, గిడ్డంగుల పంపకాల్లో సహకారశాఖీయులకు తర్ఫీదు యివ్వడానికి ఆంధ్ర, కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్వారు 29తేది కో ఆప. బ్యాంకులో ఒక సమావేశం ఏర్పాటుచేశారు. మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రారంభించారు; శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి అధ్యక్షత వహించారు.

ఉదయంనుండి సాయంత్రందాకా సహకార సంఘాలు, రైతుల అవసరాలు వగైరా అనేకానేక విషయాలమీద అధికారులు ఉపన్యసించారు. తర్ఫీదు ఎంతవరకు జరిగిందీ రేపు పరీక్షించిన, ఆచరణపైన కదా ఆధారపడివుండేది?

పెంచలకోనలో కోయపిల్ల

సినిమావాళ్ళకెందుకో పున్నట్టుండి మననెల్లూరుమీద కన్నుపడింది! మొన్నటికి మొన్న నెల్లూరీయుడైన కళావల్లభుడు రాజేంద్రకుమార్ తనచిత్రం 'మనుషులంతా ఒకటే'లోనిరసిలోహాలుకొండ,నెల్లూరు పెన్నతీరం వగైరాప్రదేశాల్లో షూటింగులు పుకొని వెళ్ళారు. రామారావు, జమున తదితర సినీదేవతలను దర్శించుకోడానికి జనం విరగబడ్డారు. ఆర్. టి. సి. వాళ్ళపంట పండింది. రోజూ దాదాపు 2 వేల రూపాయలకు తక్కువ లేకుండా వసూలైందట!

వాళ్ళట్లపోతూనే, మరొక సినిమాటీము దిగింది. పెంచల లక్ష్మీనరసింహా ప్రొడక్షన్సువారు 'కోయపిల్ల' అనే రంగులచిత్రానికి పెంచలకోనలో 25 తేది ఔట్డోరు షూటింగ్ ప్రారంభించారు. శ్రీ మేనకూరు శ్రీనివాసులురెడ్డి స్విచ్చాన్ చేశాడు. రాపూరు ఎమ్మెల్యే శ్రీ నవ్వుల వెంకటరత్నంనాయుడు క్లాప్ కొట్టాడు ఇదంతా సినిమా పరిభాష!

ఈషూటింగ్ నెలరోజులజరుగుతుందట. మాతీ నెక్కడాంటు విజయలలిత వగైరాలు పాల్గొంటున్నారు. పెంచలకోన కాబట్టి అభిమానులు భక్తి ముక్తి పొందవచ్చు!

గూడూరు ఆధ్యాత్మికసభ

గూడూరు దివ్యజీవన సంఘీయులు 2 తేది ఆధ్యాత్మిక సభ జరుపబోతున్నారు. జ్ఞానానంద యోగీశ్వరులు (కైలాసనాథకోన) ప్రసంగిస్తారట

బీహారుకు కావలి విరాళం

కావలి 'జవహర్ భారతి' ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు బీహారు వరద బాధితుల సహాయార్థం రు 810 లు రొక్కం, 250 లకు మందులు,కొన్ని గుడ్డలు వసూలుచేసి,25తేది ప్రధానికి పంపారు విద్యార్థులకు 'సమ్మె'ల పొట్లు లేకపోవడంవల్ల ఇట్లాంటి సత్కార్యాల్లో నిమగ్నులవుతున్నారు. అభినందనీయం.



స్టేట్బ్యాంకి తోటపల్లిగూడూరు శాఖ ప్రారంభోత్సవానికి రిబ్బను కత్తిరిస్తున్న కలెక్టరు సి అర్జునరావు పక్కనవట్టుకొనివున్నవారు బ్యాంకిమేనేజరు ఆర్. రామప్రసాదరావు. ప్రక్కన విరియా నూనెరిండెంటు ది వి ? మణి, కడివైపు చివర నెల్లూరు బ్యాంకి మేనేజరు ఎం. సుబ్రహ్మణ్యం.

ఇండ్లు అమ్మబడును

నెల్లూరు టవును బారెక్సులోని స్టేట్ బ్యాంకుకు పడమరపార్శ్వంలో వుండు బిల్డింగ్ యున్ను, నెల్లూరుటవున్ కొండారెడ్డిపేటలోని నెం 18/555 రు బిల్డింగ్ యున్ను అమ్మబడును. పై రెండు బిల్డింగులు మెయిన్రోడ్డులో వున్నవి.

—వివరములకు—

యం. జియావుద్దీన్

డాకుమెంట్ రైటర్

జండావీధి - నెల్లూరు.



శుభవార్త

సుఖదాంపత్య జీవితం పొందండి!

వివాహమైన మనుషులపూర్తిగాత్మప్తిపొందలేక బాధపడుచున్న వారు (పీనసనగా) నరములు బలహీనత, యింద్రియపుష్టిలేనివారు,పురుషత్వములుక్కువ,శీఘ్రస్ఖలనము, దురలవాట్లవలన అంగము చిన్నదై వినికిగ్గిపోవుట ఇటువంటి వ్యాధులలో అన్నివిషయములలో వెనుకబడి కృశించినవారు డాక్టర్సు సెక్స్ స్పెషలిస్ట్ Govt Regd చౌదరిగార్డు 70 సం॥మండి వంశపారంపర్యముగా పేరు పొందుతూవస్తున్నవారు మన నెల్లూరుపట్టణములో 13 సం॥గా నడుపబడుచున్న డా. సూరజ్ చౌదరి డిస్పెన్సరీకి విచ్చేసి వారి అమూల్యమైన చికిత్సలను పొందండి. అవసరమైనచో యంత్ర పరికరములద్వారాకూడా చికిత్స చేయబడును.

సూరజ్ చౌదరి డిస్పెన్సరీ మదీనా వాచ్ కంపెని ప్రక్కన (ట్రంకురోడ్డు — నెల్లూరు.

అభివృద్ధి నిధులు దుబారా దుర్వ్యయం కాకూడదు!

ఇంతలో ఎన్నికలు రావడంగాని అత్యవసరపరిస్థితి తొలగడంగాని సంభవం కాదు అని ఒక ప్రముఖ ఢిల్లీ పాత్రికేయుని అభిప్రాయం. ఆయన అంచనాను పూర్తిగా త్రోసేయడంకూడా సాధ్యంకాదు.

అయినా ఒకటి గట్టిగా చెప్పొచ్చు. డిసెంబరు ఆఖరికి జరిగే ఆలిండియా కాంగ్రెసు కమిటీ సమావేశాలకు రాజకీయా కాశం వినిర్మలం అవుతుంది. తుఫాను గాలులు తప్పక తప్పుబడతాయి. ఇప్పుడు

నా హైదరాబాదు
[illegible]

సుప్రీంకోర్టు ముందున్న వివాదాలుకూడా పరిష్కారమవుతాయి. దేశాభ్యుదయానికి తీసుకోవల్సిన భవిష్యత్కార్యక్రమానికి కొత్త ఎత్తుగడలు నిర్ణయమవుతాయి.

ఇప్పటి 20 అంశాల కార్యక్రమం అమలు ఎంతవరకయిందో విమర్శించుకొనే తరుణం, ప్రజలను సమీకరించడంకూడా జరుగుతుంది. ఇల్లు అలకగానే పండగ కాదు అంటారు. అట్లాగే బలహీనవర్గాలు సామాజిక న్యాయం పొందేవరకు ఎంత ఖర్చుపెట్టినా యీ కార్యక్రమం సత్ఫలితా లను ఇవ్వదు. సమష్టి శ్రేయస్సు అనేది బలహీనవర్గాల నాయకులలోకూడా పట్టుదల కలిగించాలి.

ఉదాహరణకు ప్రథమ పంచవర్ష ప్రణాళికలో గ్రామీణ యువతలో శారీరక, మానసిక వికాసానికి దోహదంచేసే కార్య క్రమాల ఖర్చుకు కొన్ని కోట్లరూపాయల కేటాయింపు జరిగింది. మన రాజకీయ, ఆర్థిక వ్యవస్థలలోనేగాక సమాజంలోకూడా పట్టణావసరాలపట్ల పక్షపాతం హెచ్చు అని పండిట్ నెహ్రూకు తెలుసు. గాంధీజీ చెవులు గింగుర్లెత్తేట్లు పదే పదే యీ విషయాన్ని చెప్పేవారు. పల్లెప్రాంతాలలో ఆటల పోటీలు, భజనపార్టీలను సంఘటితంచేసి కొత్త పోకడలు సృష్టించాలని మొకటి ప్రణాళిక ఉద్దేశించింది. అందుకే యీ డబ్బు కేటాయింపు జరిగింది. అయితే వస్తువుల సరఫరా జరగకుండానే ఆటవస్తువులవ్యాపారస్తులు, దళారీలు యీడబ్బును స్వాహా చేసేశారు.

అట్లాగే హరిజన గృహవసతి కార్యక్రమాలక్రింద జరిగిన ఖర్చుకూడా సద్వినియోగం కాలేదని మొదటి ఒకటిరెండు సంవత్సరాలలో విమర్శ వచ్చింది. అంటే ఇళ్ళే లేవనికాదు. వాసయోగ్యం కావని; సగానికి సగం కంట్రాక్టర్లు దిగమింగేశారని ఆరోపణలు. ఏజెన్సీలలో గిరిజనులు గృహవసతిక్రింద జరిగిన ఖర్చు ఇంతకంటె దారుణంగా జరిగిందంటారు. అధికారులు వచ్చిన డబ్బు ఖర్చుజరిగే సగతే ఆలోచించారు. నోరున్న అనధికారులను ఆకట్టుకుంటే బాగా జరిగిపోతున్నట్లు పబ్లిసిటీ అయిపోతుంది. అయినా అధికారులకుమాత్రం మిగిలేదేముంది. తీర్థ ప్రసాదాలకు సరిపోతుందని సమర్థించే వారుకూడా వున్నారు. ఇంతకూ డబ్బు సద్వినియోగం కావడంలేదనేది నిర్వివాదం.

ఈవిధంగా దుబారా అయిన ఖర్చు వల్లనే కొత్త ధనికవర్గం వచ్చింది. గ్రామాలలోకూడా అపూర్వ వ్యవసాయవిధానాల చేత లాభంపొందినవారే యీనాడు పట్టణాల్లో జూదశాలల్లో, వ్యభిచారగృహాల్లో, బార్‌లలో విరివిగా జల్సాలుచేస్తూ మినీ జమీందార్లు అయారు. పారిశ్రామిక విస్తరణ కార్యక్రమాలవల్ల కొత్త పెట్టుబడిదారీ వర్గం తయారయింది. ఈ వర్గాలపై ఆధారపడే రాజకీయపక్షీయులుకూడా అవతరించారు.

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధికావల్సిన దేశప్రగతికి వీరందరూ అడ్డుపడ్డారు. ప్రయత్నం చేసినకొద్దీ ప్రధాని నెహ్రూ, ప్రధాని శాస్త్రి వారి వుచ్చులో మరీబిగుసుకొని పోయారు. రెండువకొద్దాలు యీ పరిస్థితిని గమనిస్తూవచ్చిన ఇందిరాగాంధి ప్రధానిత్వాన్నికూడా వీరు వ్యర్థంచేయాలనుకున్నారు. కాని సమయంచూచి వారిపై ఆమె ఎదురుదెబ్బతీసింది. గతరెండుమూడు ఏళ్ళుగా ఆమె అనుసరించిన మార్గం అదే. దివరకు దొంగవ్యాపారస్తుల ఆటకట్టించింది; జాతిపై పగ వ్యతిరేక చర్యలు సాహసంగా తీసుకొంది: కొత్త ఆర్థిక కార్యక్రమాలకు పునాదులు వేసింది; ఎన్నాళ్ళుగానో బాకీపడిన వాగ్దానాలు నెరవేర్చడానికి రాష్ట్రప్రభుత్వాలను ములుకోలతో లేవకొట్టింది.

ఇది ఒక్క ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన విషయంకాదు. ఈ మందగింపు అన్ని రాష్ట్రాలలోనూ ఏర్పడింది. కాని కొద్దిగా ఆలస్యమయినా వెంగళరావు ప్రభుత్వం చురుకుగా యీ కార్యక్రమం అమలుకు చర్యలు తీసుకుంది. కాంగ్రెసు వ్యవస్థ పూర్తిగా శల్యావశిష్టం కావడంచేత ప్రభుత్వమే వీటి అమలుకు నడుంకట్టి చేయార్చుకోవల్సి వచ్చింది. రైతులఅప్పులపై మారటోరియం, వెట్టిచాకిరీ రద్దు మొదలయిన ఆర్డినెన్సులు జారీచేసింది. భూసంస్కరణలక్రింద మిగులు భూమి పంపకానికి సన్నాహాలు కూడా సాగుతున్నాయి రాష్ట్రాలలో ఏమూలనో జరిగినా, పేదలకు ఇళ్ళస్థలాల పంపిణీ, బంజరుల పంపకం జరుగుతున్న వార్తలు వస్తున్నాయి.

నవంబరు 7 తేదీన విజయవాడలో 20-అంశాల కార్యక్రమం అమలుపరచడానికి జరిగే ప్రదర్శనకు కాంగ్రెసు అధ్యక్షుడు కూడా వస్తారట. ముఖ్యమంత్రి ప్రధాన ఉపన్యాసకుడు. కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి చండ్ర రాజేశ్వరరావుకూడా పాల్గొంటారు. ఈరీగా ప్రభుత్వ యంత్రాంగాన్ని కూడా సమాయత్తం చేస్తున్నామన్నారు ముఖ్యమంత్రి.

దీనికితోడుగా పంచాయతీరాజ్ రజతోత్సవాలు నవంబరు 1 నుండి 19 వరకూ అన్ని జిల్లాల్లోనూ జరుగుతాయి. వీటిలో కూడా మంత్రులు, ప్రజానాయకులు యీ కార్యక్రమం వివరణ చేస్తారు. నిజంగా ప్రధాని ఇందిర 20-అంశాల కార్యక్రమం గ్రామాభ్యుదయానికి పునర్జీవం పోస్తుంది. మూగబోయిన గ్రామ్యప్రజలకు ఇది గొంతు విప్పుతుంది.

అందుకే ప్రభుత్వంలోగల ప్రజానాయకులు, పంచాయతీరాజ్‌లోగల ప్రజానాయకులు ప్రభుత్వంలో అధికారుల చర్యలు ఎంతవరకు ప్రయోజనకరంగా ఉంటున్నాయో పరిశీలిస్తుండాలి. పంచిపెడుతున్న బంజరు, ఇళ్ళస్థలాలు నిజంగా ఉపయోగపడుతున్నాయా అని అనధికార సంస్థలు పరిశీలిస్తుండాలి. లేక ఇక్కడాకూడా దళారీలనే బాగుచేస్తున్నాయా అనేచూడాలి. ప్రభుత్వ యంత్రాంగం అనే మనగజానికి అంకుశంగా ఉండాలి.

— —

ఫ్యాక్టరీ అమ్మకము

నెల్లూరు తడికెల బజారులో గల చీలలు తయారుచేయు ఫ్యాక్టరీ అమ్మకమునకు సిద్ధముగావున్నది

—వివరములకు—

జనతా బుక్ స్టాల్

ఆత్మకూరు బస్టాండు నెల్లూరు.

CITRUS PRODUCTS PRIVATE LIMITED.,
GUDUR (DEFUNCT)

NOTICE

Notice is hereby given that the Registrar of Companies, Andhra Pradesh, Hyderabad, proposes to strike off the name of CITRUS PRODUCTS PRIVATE LIMITED, GUDUR, registered as a private limited company under certificate of incorporation bearing No. 1162 of 1967-68, given by the Registrar on Seventeenth day of August, 1967 as defunct company under section 560 of the Companies Act, 1956: Any one having objection to the above may communicate the same to the Registrar of Companies, Andhra Pradesh, Hyderguda, Sultan Manzil, Hyderabad, within 15 days from the date of publication of this notice.

—Citrus Products Private Ltd.,
Gudur. (Defunct) Nellore Dt.

శివారెడ్డి పద్యాలు

పెన్నానది

తల్లి పినాకిని! లోకము
తల్లడిలిపోయింది, యింక తరకాతారే
వెల్లువదెబ్బకు పైరులు
గుల్లయిపోతాయి, ప్రజలు ఘోషిస్తారా!

చూశాము నీ ప్రతాపము,
నీశక్తి మహత్తరమ్మా, నీదగు క్రోధా
వేశము మారణహోమము
నాశనకారణము ఘోరనరకముతల్లి!

దక్షిణకాశీ గంగవు
రక్షకుడగు యీశ్వరునకురాష్ట్రం, జనతన్
భక్షణ సేయగదగదు, శ
టాక్షించుము మానియీహడావుడి పెన్నా!

దుర్వాసుడంతటోడివి
గర్వితపై నీవుపొంగి గడబిడజేస్తే
సర్వము నేనె అనుకొని,
నిర్వీర్యముజేస్త నేడె నిన్నుశపిస్తా!

పరుగులు దీశెవదెటికో,
నురుగులు గ్రక్కెదవు యెందుకోగంగమ్మా
గిరిదాటిరాకు, నీపరి
పరమేపనిగలిదుబొమ్మ ప్రగతిపథమ్మా

ధరలు నిరసించి, ధాన్యమ్ము కొనుగోలు
జేసెవాడులేక గాసిజెంది
మూల్గుతుంటె రైతు ముంచెముక్కిడిగుంటె
దాడిసేయనీకు ధర్మమగునె?

పైన సోమశిల్లా ప్రాజక్టు నిర్మిస్త
దాంధ్రదొరతనమ్ము, అంతవరకె
నీదు వుడుకుమెదుకు నీ కోపతాపాలు
యింతలోనె దేనికింతపొంగు!

ఆరిపేదలు యీ రైతులు
కరువుకు దాసుల్ప కల్లకావద్యాలే
యెరుగరు, నిదగుధాటికి
పరుగుల దీశేవు పల్లెపల్లెకు వారు!

పైరు పచ్చలెల్లపాడైతె సర్కారు
మూడుకోట్ల గ్రాంటు కూడునేక
సచ్చిదుగ్గలైతె సచ్చె ఆ జాస్తేము
చెడ్డపేరు నీకె, సెలవు పోకె!

డైరక్టరు వి. రామచంద్రన్

కొండప్రాయుపోడు కర్రోడుగాలేడు
ముసలిగాడు అంతముదుకగాడు
కలుసుకోపొయ్యి కవి రామచంద్రన్ను
దుర్చిగేసిమాశ, దురద రాశె!

రాజా అంతటోడు రామచంద్రముగారు
మాష్టరులకువేరె మంత్రివరుల
తోబస్న, వారెతోడైనసిద్దైన
తగ్గమొగ్గ తల్లిదండ్రిడైన

సీట్ల దొరకపంల దీకాకగావుంటి
అర్ధమైనదూర్చు, అయ్యవార్ల
బిడ్డలకునుకూడు గుడ్డెట్ట? చదువెట్ట?
యిల్లువాకిలెట్ట? యీపెవెవ్వ!

బంక వెళ్లుకొంటె బ్రదకొచ్చుదర్జాగ,
రిక్షవెసికెరోజూరెండుమూడు,
వరునశేక్పి నృజా పంతుళ్లమయ్యాము
రామచంద్ర! మాకురక్షణేది?

ఆర్. డి. యాదవ్

అర్ధియారుగారు! అపురు యీపూరు
తిరగకండిరెస్టుతీసుకోండి.
హెల్తుస్పాయిలైతె యెవరండిచూసేది?
పండలాదిఖర్చు మందులకును!

— —

అజంత బ్రాండు

సిమెంటు

రెడీస్టాకు వున్నది

— స్టాకిస్టులు —

ఎవరెస్ట్ ఏజన్సీస్

సంతపేట – నెల్లూరు.

నెల్లూరులో ఫోటో స్టూడియో స్థాపించబడి ఎన్నేళ్ళయిందోకాని, ఫోటో స్టాట్లుతీసే మిషన్ను ఏర్పరచింది మాత్రం ఇప్పుడే!
ఫోటోలు తీయడంలో తనకు తానే సాటి అనే మంచి పేరు, మీ అభిమానం సంపాదించుకున్న

ఉషా ఫోటో స్టూడియో

నెల్లూరికి మొట్టమొదటిసారిగా

ఫోటో స్టాట్ మెషిన్

Photostat Mechine

తెప్పించింది.

మీ డిగ్రీలు, సర్టిఫికేట్లు, ప్రోనోట్లు తదితర పత్రాలను ఫోటో తీయించి సరైన నకళ్ళు పొందాలంటే ఇక మద్రాసు గిద్రాసు వెళ్ళక్కర్లేదు. మీకు అందుబాటులోనే వుంది.

—సంప్రదించండి—

ఉషా ఫోటో స్టూడియో

ట్రంకురోడ్డు – నెల్లూరు.

ప్రకటన

ఇందువెంట యావన్మందికి తెలియ చేయడమేమనగా– రాపూరు తాలూకా, వెదనపర్తి గ్రామ కాపురస్తుడు వసువులేటి సుబ్బరామయ్య తే 25–12–74 దీన చనిపోయినాడు. ఆయనకు భార్య లక్ష్మమ్మ, మైనర్ పిల్లలు (1) శ్రీనివాసులు (2) నరసింహులు (3) పెంచలయ్య (4) సుబ్బమ్మ (5) వెంకటేశ్వర్లు– అనువారలు కలరు. ఆయన చనిపోవునప్పటికి ఏవిధమైన ఋణములు చేసియుండలేదు. కుటుంబ పోషణకుగాను ఏవిధమైన అప్పులు చేయవలసిన పనిలేదు యిటీవల ఆయన భార్య లక్ష్మమ్మ దుష్టులతో మైనర్లను నష్టపరచవలయుననే దురుద్దేశ్యముతో ఆస్తులను పరాధీనము చేయుటకు ప్రయత్నించుచున్నట్లున్ను అందుకుగాను అప్పులు సృష్టించినట్లు తెలియుచున్నది. ఎట్టి వ్యాకాంతములు చేసినను, అప్పులు చేసినను మైనర్లను, మైనర్ల ఆస్తిని బద్ధగించవలసినదీ యిందుమూలముగా తెలియ చేయడమైనది.

ఇట్లు,

కాలింశెట్టి పెంచలనరసింహులు

మైనర్ల మేనమామ.

బుచ్చిరెడ్డిపాళెం.

టెంకాయ మొక్కలు

సరిక్రొత్త జాతులు అమ్మబడును.
హైబ్రిడ్ అరటి మొక్కలుకూడా అమ్మబడును.

T. R. Horticultural Gardens,
Jagadavipet.
or
1/253, Nawabpet Center,
Nellore-2. (A. P.)

శుభవార్త

జొన్న పండించు రైతుసోదరులారా!

మావద్ద అత్యధిక దిగుబడులనిచ్చు

సోనా బ్రాండు

సి. ఎస్. హెచ్-1 మరియు సి. ఎస్. హెచ్-5

జొన్న విత్తనములు

అగ్రికల్చరల్ డిపార్టుమెంటువారిచే నర్థిపై చేయబడి అమ్మకమునకు సిద్ధముగా యున్నవి.

మా విత్తనములు ఆకర్షణీయమైన కమీషను పద్ధతిపై అమ్ముటకు డీలర్ల నియామకానికి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉచిత దరఖాస్తుఫారములకు

సదరన్ సీడ్స్ కార్పొరేషన్ వారిని

సంప్రదించండి.

మా విత్తనములు ఈ క్రిందిబోట్లకూడా మా రేట్లకే లభ్యమగును

బాలాజీ ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్

గాంధినగర్ – నెల్లూరు

ఫార్మర్ సీడ్ సెంటర్ కె. వి. ఆర్. షెడ్‌దగ్గర-నెల్లూరు

శ్రీ రమణ అగ్రో సర్వీస్ సెంటర్ గూడూరు.

భాగ్యలక్ష్మి రైతు డిపో కావూరు.

విఘ్నేశ్వర రైతు డిపో పొదలకూరు.

ఇట్లు,

సదరన్ సీడ్స్ కార్పొరేషన్

గ్రామ్స్ : కామధేను ఫోన్ : 1499

16/180 ట్రంకురోడ్డు — నెల్లూరు.



ప్రతినెల సంప్రతించు ప్రదేశములు

బీరాల : తే 13-11-75 ది ఉ. 8 గంటల నుండి మ. 12 గంటల వరకు
శ్రీ వెంకటేశ్వర లాడ్జి, మెయిన్ రోడ్డు, గర్ల్స్ హైస్కూలు ఎదుట

గుంటూరు : తే 14-11-75 ది ఉ. 8 గంటల నుండి మ 12 గంటల వరకు
M/s. ది మెడికల్ స్టోర్స్, లీలామహల్ టాకీస్ వద్ద, కొత్తపేట.

తెనాలి : తే 15-11-75 ది ఉ 8 గంటల నుండి 11 గంటలవరకు
శ్రీ కన్యకాపరమేశ్వరి సత్రం, బోస్ రోడ్డు

రాజమండ్రి : తే 16-11-75 ది ఉ. 8 గంటల నుండి సా. 2 గంటల వరకు
M/s, ఈశ్వరదాస్ అండ్ కో., ఇన్నిస్‌పేట.

నెల్లూరు : తే 4-11-75 ది ఉ. 9 గంటల నుండి మ 12 గంటల వరకు
అజంత హోటల్, ట్రంకురోడ్డు.

తిరుపతి : తే 5-11-75 ది ఉ. 9 గంటల నుండి మ. 12 గంటల వరకు
సా. 3 గంటల నుండి 5 గంటల వరకు
హోటల్ విహార్ ఆనెక్స్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, తేరువీధి

చిత్తూరు : తే 10-11-75 ది ఉ. 9 గంటల నుండి 12 గంటల వరకు
యం. ఆర్. ఆర్. లాడ్జి, హైరోడ్డు.

నెర్విట్యూల్ ఇమిటాల్
(రెడ్‌లేబిల్)

మాచే తయారు చేయబడుచున్న నెర్విటాల్ పేరుమార్చి ఇమిటాల్ (రెడ్‌లేబిల్)గా మార్కెటు చేయుచున్నాము.

ఆకలిని, జీర్ణశక్తిని వృద్ధిగించును. బలము చేకూర్చును.

220 మి లీ సీసా: రూ. 7-50.

ఇండియన్ మెడిసిన్ సేల్స్‌హౌస్

దూబగుంట నివాస్ — విజయవాడ-2

శ్రీ వెంకటేశ్వర ఫైనాన్సు కార్పొరేషన్

బుచ్చిరెడ్డిపాళెం.

19వ్యా 27-10-75ఫలితాలు

ఒక్కొక్కటి రూ 216-00 లు చొప్పున
నెం 1116 దొరస్వామి కృష్ణయ్య – నెల్లూరు.
నెం 711 వురిటి హరిప్రసాద్ – నెల్లూరు
నెం 742 షేక్ హయత్‌బాషా – బుచ్చి
నెం 886 సాంద్రశేఖరమ్మ – కోవూరు
నెం 378 గ్రంధి సుబ్బాలక్ష్మమ్మ – బుచ్చి

ఇల్లు అమ్మబడును

17/206 కర్ణాలవారివీధి, నెల్లూరులో 42 అంకణాలు ఖాళీస్థలంలో 13 అంకణాల మిద్దెయిల్లు అమ్మబడును.

—వివరములకు—

ఎన్. పుణ్యకోటినాయుడు

రాయల్ సోడా ఫ్యాక్టరీ,
కె వి ఆర్. షెడ్ దగ్గర – నెల్లూరు

శ్రీ కృష్ణా ఫైనాన్సు కార్పొరేషన్

రిజిష్టర్డు నెం. 3371
ట్రంకురోడ్డు – నెల్లూరు.
బెనిఫిట్ స్కీము

13 వ డ్యా ఫలితములు

నెం. 129 యరమాకుల కమల, దామవరం. రూ 310-00
నెం 1156 వేనుంబాక కోదండరామిరెడ్డి. కొత్తకోడూరు. రూ 310-00
నెం 1097 రాజా లక్ష్మివిజయశ్రీ నెల్లూరు-2. రూ 310-00

కొండా రామసుబ్బారెడ్డి
మేనేజింగ్ పార్టనర్.

నెల్లూరు జిల్లా అఫిషియల్ రిసీవరు కోర్టులో

కారలి సబ్‌కోర్టు ఐ. పి. నె 2/71

గండాం పిన్నయ్య, తండ్రి– పిచ్చయ్య. వేలుపోడు, కోవూరు తాలూకా.

—యిన్‌సాల్వెంటు

పై నె బరు యిన్‌సాల్వెంటువల్ల కావలసిన బాకీలకు ఆయా క్రెడిటర్లు తమ బాకీరు ఋ వు పత్రములను ఈ ఆఫీసులో తే 30-11-75 ది లోగా దాఖలు చేసుకోవలయును. అట్లు దాఖలుచేసుకొనని క్రెడిటర్లకు దామాషాయి పంపిపెట్టబడదు.

—డి. వీరభద్రరావు.
అఫిషియల్ రిసీవరు.

తెనాలి డి. ము కోర్టులో

O. S. 306/75

The Ponnur Muncipaliti, Represented by its Commissioner, and S. O- –వాది.

బి. రామయ్య –ప్రతివాది.

తన్నీరు రామయ్య, (కేరాఫ్ రోశయ్య) 9 వ వార్డు-పొన్నూరు- గారికి

పై నెంబరున దావాలో మీరు హాజరయి నిమిత్తం తే 17-12-75 దినం వాయిదా అయివున్నది. కనుక సదరుతేది హృదయం 10 గంటలకు పై కోర్టుగారి ఎదుట హాజరై మీకుగల ఆక్షేపణను తెలుపుకోవలెను.

—వి వి సుబ్బారావు,
వాది అడ్వకేటు.

జమీకారైతు చందా

సంవత్సరం చందా రు 20-00
6 మాసములకు రు 11-00
అంతకు తక్కువకాలం చందాయివ్వదు.
విడివడి రు 00-40

ఊన్నమాట

(3 వ పేజీ కొనసాగింపు)

కారణాలవల్ల రంగారెడ్డిగారు నిజమైన పాత్రకేముఖీ! అభినయపాత్రుడవుతాడు.

కాని ఇటీవల ఆయన కాబినెట్‌లోని ఒక మిన్న వుద్యోగి బదలీ సందర్భంలో జరిగిన అన్యాయాన్ని చూచిన తర్వాత ఇది రంగారెడ్డి పరిపాలనలో జరిగిన వ్యవహారమేనా? ఆయన పరిపాలనకూడా ఇంత వదులెక్కిపోయిందా? అనే ఆశ్చర్యమును కాదు- ఆవేదన కలిగింది. సచివాలయంలోని ఒక వుద్యోగిని ఒకదోటనుండి ఇంకో దోటకు బదలీ చేశారు. అతను ఆ వుత్తర్వులకు లోబడి యుద్ధానికిపోయి చేరాడు. సంసారాన్ని తరలించుకొనిపోయాడు పిల్లలు బి. సి. లకూడా తీసుకొనిపోయారు కొత్త దోట కుదుటపడడానికి ప్రయత్నిస్తున్నాడు. పదిహేనురోజులుకాలేదు; ఇంతలోనే ఇంతటి వేరొకదోటకు బదలీ ఆర్డరు! ఆ వుత్తర్వులు కూడా ఇనివరకు అక్కడ వున్నవాడికోసం! అంతేకాదు; తనకు సంబంధంలేని, తనకు ఆసక్తిలేని స్థానికరాజకీయవాదియైన ఒక మహిళను ప్రీత్యర్థం జరగడం. ఇంత అన్యాయపు వుత్తర్వు రంగారెడ్డిగారు చేశారంటే ఎట్లానమ్మడం? ఆయనపాలనా పోషణం యింతగా సడలిందంటే ఎట్లా విశ్వసించడం?–నమ్మకశక్యని సంఘటన ఇది. పిల్లికి చెలగాటం, ఎలుకకు ప్రాణ సంకటం అయిన సంఘటన ఇది. ఎవ్వరికీ చెప్పుకోలేని, చెప్పించుకోలేని ఒక బలహీనుడి దయనీయ సంఘటన ఇది.

ఆ ఉద్యోగిమీద ఆసక్తితో, అభిమానంతో చేస్తున్నవిమర్శకాదిది. ఆతను ఒక జోట కాకుంటే ఇంకోచోట పనిచేసుకుంటాడు; చేసుకోవాలి. కాని రంగారెడ్డిగారి పరిపాలన ఇంత వదులు కాకూడదని, వ్రేలెత్తి చూపకగింది కాకూడదనని ఈ రచయిత ఆకాంక్ష; అది వెలిబుచ్చడమే ఈ వ్రాత వుద్దేశ్యం.

రామాయణం

(4 వ పేజీ కొనసాగింపు)

రామాయణం 'ఇజ్వాకులాం' అనే పదంతో ప్రారంభమవుతుంది. రెండిటికీ 'ఇ' అనే పదమే మొదలు. యజుర్వేదాన్ని దృష్టిలో వుంచుకొనే వాల్మీకి అట్టా వ్యాఖ్యానించాడని వేదవినికుడు రాముడు ఉపనిషత్తులో చెప్పిన వాటన్నిటికీ రాముడు ఆదర్శం.

'సీతాపహరణం తర్వాత, ఆమె ఆభరణాలను గుర్తుపట్టమన్న రాముడితో లక్ష్మణుడు అనిన మాటలలో అతడి శీలం వ్యక్తమవుతుంది. ''నాహం జానామి కేయూరే, నాహం జానామి కుండలే,నూపురే త్వభిజానామి, నిత్యం పాదాభివందనాత్'' అని ఒకే ఒక్క శ్లోకంలో లక్ష్మణుడి శీలం చెప్తాడు.

'కాళిదాసు దృష్టిలో కవి శబ్దం ఒక్క వాల్మీకికే! రామాయణాన్ని చెప్పటంసిందంతా వాల్మీకిచెప్పేకాకుండగనుక,కాళిదాసుగంగజా 204 శ్లోకాల్లో చెప్పేస్తాడు. ఐతే కాళిదాసు పదోవైదికిగలవాడుగనుక వర్ణసాగర్భాన్ని వ్యవహరిస్తాడు.''

–ఇంతకమించి చెప్పకోవడగ్గదేమీలేదు శేషశాయిగారి ప్రసంగంలో. మిగతాదంతా శాఖాచంక్రమణమే!

సభను అధ్యక్షించిన శ్రీ మోచర్ల రామకృష్ణయ్య- శ్రీరాముని గుణాలకు శాశ్వతమైన విలువలున్నాయనీ, అగత్తు వున్నంతకాలం వాటిని ఆరాధిస్తూనే వుంటామనీ, రాముణ్ణి దేవుడుగా ఆరాధించకపోయినా, సుగుణాలకు ఒళ్ళు వంచి నమస్కరించవలసిందేనని అన్నారు.

పనిలోపనిగా, సన్మానకర్త శ్రీ దుగ్గిరెడ్డి వెంకటరమణయ్య 'రమణీయరామాయణం – ఉత్తరకాండ' కావ్యావిష్కరణ కూడా ఈ సభలో జరిగిపోయింది. డాక్టరు వెలవాడ గోపాలరెడ్డిగారు ఆవిష్కరించారు. ''వాల్మీకి, వ్యాసుడు, కాళిదాసు, భవభూతి వంటి మహాకవులందరిచే కీర్తింపబడిన రాముడెంత చరిత్రమైనవాడో! సాహిత్యానికి, సంప్రదాయానికి, ధర్మానికి వున్నాడి రాముడు''–అన్నారు గోపాలరెడ్డిగారు.

దుగ్గిరెడ్డి వెంకటరమణయ్య, ఐండ్ల వెంకటరమణయ్యకూడా ప్రసంగించారు.

మిరప

(4వ పేజీకొనసాగింపు)

యూరియా 300 మి లీ శేక పొటాషియూస్ 200 మి. లీ. 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

45వ రోజు: ముడత, ఆకు తినే పురుగులు, పూత రాలిపోవడానికి-పొటాషియూస్ 50 శాతం 300 మి లీ, శేక మలాథియాస్ 50 శాతం 600 మి. లీ., ట్రైకోపిక్స్ 50 మి లీ, 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

65వ రోజు: బూడిద తెగులుకు-15 కిలోల గంధకపు పొడి చల్లాలి.

75వ రోజు: ముడత, కాయతొలచు పురుగు, కొమ్మకాయ కుళ్ళుకు-ఎండోసల్ఫాన్ 500 మి. లీ, ట్రైకాజ్ 750 గ్రాములు 300 లీటర్ల నీటిలోకలిపి పిచికారి చేయాలి.

115వ రోజు: కాయతొలచు పురుగులు కాయలు రాలిపోవడం–పొటాషియూస్ 300 మి. లీ, ట్రైకోపిక్స్ 75 మి లీ.. 300 లీటర్ల నీటిలో కలిపి పిచికారిచేయాలి.

135వ రోజు: కాయ కుళ్ళు, కాయతొలచు పురుగు-కార్బరిల్ 50 శాతం 1½ కిలో, ట్రైకాజ్ 750 గ్రా., యూరియా 2 కిలోలు 300 లీటర్ల నీటిలోకలిపి పిచికారి చేయాలి.

155వ రోజు: కాయ కుళ్ళు, కాయతొలచు పురుగుకై-ఎండోసల్ 750 మి. లీ. యూరియా 2 కిలోలు 300 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

గమనిక: యూరియా కలిపి పిచికారి చేయు ద్రావణములు 20 గ్రాముల చక్కెర కాని, బెల్లముకాని కలపాలి.

పై మోతాదులు ఒక ఎకరా మిరప తోటకనుకూడా గమనించాలి.

పంచాంగం

నరక చతుర్దశి

1-11-1975 తేది శనివారం రాత్రి నాలుగోజాము అనగా గం. 4-15 నిమిషములు మొదలు గం. 5-15 నిమిషాలలోగా అభ్యంగనస్నానం చేయవలెను.

దీపావళి పండుగలు

2-11-75 తేది నరక చతుర్దశి
3-11-75 తేది దీపావళి

విశాఖకార్తె

6-11-75 తేది తెల్లవారిజాము 5-10 నిమిషాలకు విశాఖకార్తె ప్రవేశము.

నవంబరు తిథులు

1 శని త్రయోదశి రా. 11-17 గం. వ.
2 ఆది చతుర్దశి రా. 9-00 ,,
నరకచతుర్దశి.
3 సోమ అమావాస్య రా. 6-50 ,,
దీపావళి
4 మంగళ కార్తీక శుద్ధ పాడ్యమి సా. 4-54 ,,
5 బుధ విదియ మ. 3-42 ,,
6 గురు తదియ మ. 2-06 ,,
7 శుక్ర చవితి మ. 1-20 ,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

నాగిరెడ్డి ఆధ్వర్యాన మద్రాసులో డిస్నీల్యాండ్!

★ పెద్దలను మించిన ఆదర్శమూర్తి రాజబాబు - జాగ్రత్తపడాలి!

★ కథలు కట్టలుకట్టలు, నవలలు పుట్టలు పుట్టలు - అయినా కాపీచిత్రాలే కోకొల్లలు!

★ తాతలనాటి కథ 'తాతమ్మకల'కు అవార్డు-ముఖ్యమంత్రి పరాకు, సమాచార మంత్రి చిరాకు!

★ "మాంగల్యానికి మరోముడి" - గంజాయివనంలో తులసిమొక్క!

తెలుగు పరిశ్రమ హైదరాబాదుకు, కన్నడ పరిశ్రమ బెంగుళూరుకు, మలయాళ పరిశ్రమ కేరళకు వెళ్ళిపోయే సూచనలు కనిపించటం, ఆయాభాషా చిత్రాల పెద్దలు వారివారి ప్రయత్నాలను తీవ్రతరం చేయటం- మదరాసు ప్రభుత్వాన్ని, తమిళ సినీపరిశ్రమను, మదరాసులోని స్టూడియో అధినేతలను తీవ్రంగా కలత పరిచినట్లు సూచనలు కనుపిస్తున్నాయి. ఏయేభాషా పరిశ్రమలు ఆయారాష్ట్రాలకి వెళ్ళిపోయిన తర్వాత, మదరాసుకు ఇంతకాలంగావున్న 'సినిమా ప్రాముఖ్యం' పూర్తిగా తగ్గిపోయి, 'హాలీవుడ్ ఆఫ్ ఇండియా' గా మదరాసుకువచ్చిన పేరుప్రఖ్యాతులు సన్నగిల్లిపోయి, యీ నగరం యితర సాధారణ నగరాల స్థాయికి కుదించబడే అవకాశం కనుచూపుమేరలో వున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

ముఖ్యంగా, యిటీవలి కాలంలో తెలుగు రాజధానిలో రెండు కొత్తస్టుడియోల పునాదులువేది- అవి శరవేగాన నిర్మింపబడటం, అట్లాగే హైదరాబాదులో జరిగే చలనచిత్ర నిర్మాణానికి తెలుగు ప్రభుత్వం పూర్తివత్తాసునివ్వటం ఒకవైపు జరుగుతూంది. వరోవైపు కన్నడ ప్రభుత్వం, మైసూరులో తయారయే చిత్రాలకు- భాషాభేదం లేకుండా - లక్షన్నర రూపాయిలు సబ్సిడీయివ్వటం, కొత్త స్టుడియోల నిర్మాణానికి పూనుకోవటం, తాజాగా బెంగుళూరులో ఒక "కలర్ లాబొరేటరీ" ఆవిర్భవింపటం జరిగింది.

బహుశా, పొరుగురాష్ట్రాల యీ విస్తృత పథకాలన్నింటికీ విరుగుడుగాను, ప్రత్యామ్నాయ చర్యగాను తమిళనాడు ప్రభుత్వం కూడా కృషిని ఆరంభించింది. మదరాసుకు 25మైళ్ల దూరానవున్న వండలూరు అనే శీతలపర్వత ప్రాంతపుమధ్యన నూరు ఎకరాల ప్రదేశం ఆక్రమించి, అక్కడే సరికొత్త 'డిస్నీల్యాండ్' నిర్మించాలన్న తమిళనాడు ప్రభుత్వ కృషికి శ్రీ నాగిరెడ్డి ఆధ్వర్యం వహిస్తారని వార్త.

అట్లాగే, నిర్మాతల పాలిట ఆశనిపాతంగా తయారయి, మిక్కటమైన 'అడ్డెం'ను వసూలు చేస్తూ, యిష్టారాజ్యంగా చెలామణీ అవుతున్న పెద్ద థియేటర్లనుకూడా బాళీయంచేసే కృషి జరుగుతూంది- శ్రీ కరుణానిధి చేసిన యీప్రకటన మదరాసు ఫిలిం వర్గాలలో కొత్త ఉత్సాహాన్ని యిచ్చింది.

తమిళనాడు ప్రభుత్వం యితర సహాయాలనుకూడా అందచేసే అవకాశంవుంది.

ఎన్నిరకాల ఆకర్షణలు కొత్తగా మదరాసు ప్రభుత్వం యిచ్చినా, ఏయే భాషా చిత్రాలు ఆయారాష్ట్రాలకు వెళ్ళే ప్రయత్నాలు అంత సులభంగా ఆగవు కాలప్రవాహానికి వంతెనలు కట్టలేం, కట్టినా తట్టుకోవు!

• • •

పటుడింతయి, అంతింతయి నలభైఏళ్ళ వాడయ్యాడు!

రాజబాబుకు నలభై సంవత్సరాలు నిండాయి. అతని పుట్టినరోజు వేడుకలు మదరాసు వాణీమహల్లో వైభవోపేతంగా జరిగాయి మూడురోజులపాటు. శ్రీ జగ్గయ్య అధ్యక్షత, పలువురి వక్తల ఆశీర్వచనం, ముగ్గురు సిద్ధహస్తులకు సన్మానం, చక్కని వినోద కార్యక్రమాలు—రాజబాబు సన్మానంలోని ముఖ్యాంశాలు.

'జెమినీ'

గత నాలుగైదేళ్ళుగా రాజబాబు తన పుట్టినరోజున, కేవలం తనకే ఒకపండుగ గాకుండా, తనవారందరూ ఆనందించే, నలుగురూహర్షించేట్లు జరుపుకుంటున్నాడు. ఇది ఎంతో ఆరోగ్యకరమైన సంప్రదాయం.

ఏటా కొందరు పెద్దలను ఎన్నుకోవటం, వారికి యథోచితంగా సన్మానం చేయటం జరుగుతూంది. అట్లాగే ఈ సంవత్సరం జర్నలిస్టు ఇంటూరి, మాజీహీరో నారాయణరావు, మాజీ నిర్మాత కడారు నాగభూషణంగారలు అట్లాంటి సన్మానపు అర్హత పొందారు.

కాలంలో మార్పు రావటం, చిన్న నటుడుగా జీవితంఆరంభించిన రాజబాబు పెరిగి పెద్దవాడయి అగ్రతారల జాబితాలోకి వెళ్ళటం జరిగినా, అయనకు ప్రజాహిత కార్యక్రమాలపట్ల మక్కువ ఎక్కువ కావటం చెప్పుకోదగిన విషయం. ఒకవైపు కోరుకొండ జూనియర్ కళాశాల ఆవిర్భవించటం, మరోవైపు రాజమండ్రి స్కావెంజర్స్‌కు గృహావసతి లభింప చేయటం-రాజబాబు కార్యక్రమాల్లో ముఖ్యమైన అంశాలు. ఇవిగాక, రాజబాబు చేసిన ఎన్నో దానాలు గుప్తదానాలుగా వుండిపోయాయి.

రాజబాబు కంటె పెద్దలు ననవారు ఎందరో వున్నారు తెలుగు పరిశ్రమలో. కాని ప్రజాహిత కార్యక్రమాల్లో రాజబాబు వారందరినీ మించి, వారికిలేని పెద్దరికం సంపాదించ గలగటం ఆ చిన్నవాని ఔన్నత్యానికి నిదర్శనం.

కాని, ఒక్కమాట. దేశం కోసమనీ, ప్రజల కోసమనీ తనను తాను మర్చిపోకుండా వుండాలి. కెరీర్ ఎప్పుడూ ఒకే విధంగా వుండదు. ముఖ్యంగా సినీ పరిశ్రమలో విలువలు ఎప్పటికప్పుడు మారుతూ, నిన్న చెలామణీ అయిన ముఖాలు రేపటికి చీదరింపబడ్డాయి. అందువల్ల, రాజబాబు తనుకూడా తగినంత జాగ్రత్తవడకపోతే, రేపటిరోజున తన పూర్వపు ఔన్నత్యాన్ని, సహృదయతకు విచారింపవలసివస్తుంది!

• • •

మార్కెట్‌లోకి 'పాకెట్ బుక్స్' రూపంలో ఎన్నో నవలలు వస్తున్నాయి. వారపత్రికల ద్వారాను, మాసపత్రికల ద్వారాను కథలు పుట్టలు పుట్టలుగా దిగుబడి అవుతున్నాయి.

అయినా, ఏ చిత్రం చూసినా ఫలానా దానికి ఆధారం అనో, మరోదానికి అనుకరణ అనో అంటున్నారేగాని, 'స్వంత కథలు' అని చెప్పదగినవి చాలా తగ్గిపోతున్నాయి.

విజయవంతం అయిన చిత్రాల ధోరణులుకూడా అట్లాగేవున్నాయి. 'జంజీర్' హిందీ చిత్రం, తెలుగులో 'నిప్పులాంటి మనిషి'గా తయారయి, హిట్ అయింది. అట్లాగే, 'దూదోంకి బారాత్' తెలుగులో 'అన్నదమ్ముల అనుబంధాలు'గా రూపొంది మొన్ననే శతదినోత్సవం జరుపుకొన్నది. ఈ రెండు చిత్రాలు విజయవంతం కావటంతో, హిందీ చిత్రాలకు తెలుగు మార్కెట్‌లో గిరాకీ పెరిగింది. 'రోటీ' చిత్రాన్ని మళ్ళీ వై. వి. రావు వెండితెరకెక్కిస్తున్నారు. 'దీవార్' చిత్రాన్ని రాజ్యం పిక్చర్స్ వారు పునర్నిర్మిస్తున్నారు. 'ధరమ్' చిత్రం అనుకరణకూడా జరుగుతూంది. ఈ చిత్రాలన్నింటికి కథానాయకుడు ఎన్. టి. రామారావు కావడం గమనార్హం.

కేవలం, యిట్లా కాపీ చిత్రాలకే ఎగబడటం, మక్కికి మక్కీ తెలుగు తెరకు అనువదించటంలో, నిర్మాతల సౌలభ్యం వ్యక్తం అయినా, యిది ఆరోగ్యకరమైన సంప్రదాయంకాదు. తెలుగులో తయారయినా, హిందీ చిత్రాలు హిందీ చిత్రాల్లాగానే వుంటాయి అరవ చిత్రాలు అరవవాసన కొడుతూనే వుంటాయి. నిర్మాతలకు తగినంత ధైర్యంతో పాటు, అభిరుచికూడా వున్నప్పుడే తెలుగు భాషలో తెలుగు చిత్రాలు తయారయే అవకాశం వుంది.

అట్లా ధైర్యంచేసి, విజయవంతమైన వుదాహరణలుకూడా మనకున్నాయి. రామాయణంవంటి చక్కని తెలుగువారి కథను (రాముడు తెలుగువారి దేవుడు) బాపు, రమణలు 'ముత్యాల ముగ్గు' రూపంలో అందివ్వలేదా?

అట్లాగే, విశ్వనాథ్ - డి. వి. యస్. రాజుగారల కాంబినేషన్‌లో వచ్చిన రంగుల చిత్రం 'జీవనజ్యోతి' తెలుగువారి హృదయాలను దోచుకోలేదా?

ఇంతకూ కాస్త ధైర్యంచేసి, ప్రవాహానికి ఎదురీదాలంటే అందరికీ సాధ్యం ఎట్లా అవుతుంది?

• • •

ఈనాటి ప్రభుత్వ యంత్రాంగంలోనేగాక, నవసమాజ స్థాపనకుకూడా పునాదులుగా భావించబడే భూసంస్కరణలు, కుటుంబ నియంత్రణ-అన్న రెండు అంశాలను వ్యతిరేకిస్తూ, ఎన్. టి. రామారావు వ్రాసిన "తాతమ్మకల" చిత్రం కథకు రాష్ట్ర ప్రభుత్వపు అవార్డురావటం బాగా తర్జన భర్జనలకు గురిఅయింది. ఉత్తమ చిత్రాలను, అభ్యుదయవాదులను ప్రోత్సహింపవలసిన ప్రభుత్వం ఒకరకంగా ఇటువంటి కథలను ఎన్నిక చేయటం, తమ తమ విధానాలను తామంతట తామే కించపరచుకోవటమేనన్న ప్రజాభిప్రాయాన్ని ఒక్కసారిగా ఎవరూ విస్మరింపలేరు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి కమిటీ యీ అవార్డులను ఖాయపరచింది. అవార్డులను ప్రభుత్వం అందచేసింది. అయినా, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుగానీ, సమాచార ఆర్థికశాఖామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డిగానీ "తాతమ్మకల" కథకు యిచ్చిన బహుమతిని సమర్థించలేదు; సరిగదా, తాము అందుకు వ్యతిరేకిస్తున్నామని ఆనాటి వేదికపైనే నిష్కర్షగా చెప్పారు. కాని, శ్రీ గోపాలరెడ్డి వంటి బాధ్యతాయుతమైన వ్యక్తిని అధ్యక్షునిగా ఏర్పాటుచేసిన కమిటీ నిర్ణయాలను తూ. చ. తప్పకుండా గౌరవించేందుకే, ప్రభుత్వం వారి నిర్ణయాల ప్రకారమే అవార్డులను యివ్వటం జరిగింది. శ్రీ గోపాలరెడ్డి వంటి సాహితీవేత్త, సామాజిక శిల్పాని ఎందుకు యిట్లాంటి పొరబాటు చేశారో వూహించలేక పోతున్నాం.

ఇంతజరిగినా, శ్రీ రామారావు యిప్పటికీ తమతప్పును సమర్థించేందుకు, తమ కథకు లేని ఔన్నత్యాన్ని ఆపాదించేందుకు ప్రయత్నం చేయటం విచారకరం, విషాదకరం. భూసంస్కరణల గురించీ, కుటుంబ నియంత్రణ గురించి యీనాడు ఎంతటి పసివాడైనా ఏకాభిప్రాయానికి వస్తున్న యీ రోజుల్లో, ఎన్. టి ఆర్. యింకా వెనుకబడివున్నారా?

తప్పులు చేయవచ్చు. ఏదో తొందరపాటులోనో, లేదా ఆ పరిస్థితికి, సినిమా "కమర్షియల్ సెటప్"కు అనుకూలమైన కథ వ్రాసుకొని వుండొచ్చు మనిషి అన్న తరువాత లోపాలు జరుగుతుంటాయి. అందులో తప్పులేదు.

కాని, తన తప్పును తాను తెలిసికొన్న మనిషి గొప్పవాడవుతాడు. మరి ఎన్. టి. ఆర్......?

—కొరవ 10 వ పేజీలో

కూనలమ్మ పదాలు

"రసిక్"

మేలుకాంచెను ప్రభుత
మేలుపొందెను జనత
బాగుకొన్నది జనత
ఓ కూనలమ్మా!

సంఘ విద్రోహులకు
చైతన్య రహితులకు
పిలుపునచ్చెను తుదకు
ఓ కూనలమ్మా!

లంచాల మియ్యాలు
స్మగ్లింగు వియ్యాలు
సంఘాన దయ్యాలు
ఓ కూనలమ్మా!

దయ్యమైనను మగాళ్లు
దమలాడైనను నీళ్లు
పట్టి తన్నిన నాళ్లు
ఓ కూనలమ్మా!

దయ్యాల కీకమందు
దండమెట్టుట బందు

దండమ్మె తగుమందు
ఓ కూనలమ్మా!

ప్రజల రక్తము పిండు
పెద్దమనుషుల పిండు
చిల్చిఅడుము చెండు
ఓ కూనలమ్మా!

చేసిచూడుము దాడి
ప్రతిమేడ ఒకమేడి
మాయ బంగరుచేడి
ఓ కూనలమ్మా!

ప్రతిఒక్క మస్తాను
ఒక్కొక్క సైతాను
ఎక్కువే గెలచును
ఓ కూనలమ్మా!

కొంపలార్పక తాను
కోటీశు డెట్టవును
ఎవడింక నమ్మేను
ఓకూనలమ్మా!

ఘనుల పొట్టలు విచ్చె
క్రిములు వెల్వడి వచ్చె
జనత కన్నులు విచ్చె
ఓకూనలమ్మా!

ఎట్టకేలకు తుదకు
స్వార్థశక్తుల బతుకు
కాకులకు గద్దలకు
ఓకూనలమ్మా!

పేదోళ్ళ మెతుకొచ్చు
గాపోళ్ళ జడకుచ్చు
దీనికేమనవచ్చు
ఓకూనలమ్మా!

అక్రమాల వదియుండు
బాధ్యముల నప్పెండు
"గానేల్ దీవెండు"
ఓకూనలమ్మా!

పాపములు క్రమియింత్రు
పాపములు వతియింత్రు
దానవుల్ నశియింత్రు
ఓకూనలమ్మా!

సాగదిక సాగదిక
ద్రోహాలు సాగదిక
దోపిడీల్ సాగదిక
ఓ కూనలమ్మా!

తగ్గదిక తగ్గదిక
ఉమ్మలిక తగ్గదిక
ధరవరల్ తగ్గునిక
ఓ కూనలమ్మా!

పెచ్చు ర పెచ్చునిక
సుఖశాంతు లెచ్చునిక
ఉత్పత్తి పెచ్చునిక
ఓ కూనలమ్మా!

హెచ్చునిక హెచ్చునిక
ప్రముద్యులకు మృత్యువిక
ప్రముక్తులుల్ చత్తురిక
ఓ కూనలమ్మా!

మంచికాలము వచ్చె
చెడుతలంపులు చచ్చె
క్రమశిక్షణము హెచ్చె
ఓ కూనలమ్మా!

సజ్జనాళికి కాంతి
దుర్జనాళికి భీతి
లోకమెల్లెడ కాంతి
ఓ కూనలమ్మా!

కావలి డి॥ ము॥ కోర్టులో

ఇ. పి. 176/74 ఓ. ఎస్. 281/73

ఇంకు రామిరెంగయ్యనాయుడు —డి. హో.

అవనిగడ్డ కోటింగం —జె డి.

ప్రతివాది తాలూకు ఈక్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థి కావలి డి. ము. కోర్టు యెదుట తే 17-11-75 దిన బహిరంగముగా యాలంవేయబోవుచున్నారు. గనుక పాటదార్లు హాజరై పాటలు పెట్టుకొన వచ్చును

—షెడ్యూలు —

కావలి సబ్‌రిజిస్టరులో చేరిన కావలి తాలూకా ఇంకుపారిపాళెం గ్రామములో ప్రతివాదికి హక్కు స్వాధీనానుభవంగల—

1) నెం 110 పట్టాదాఖలా మెట్ట సర్వే నెం 210-1 యి 6-95 ట్టు లేక 2--8131 హెచ్చాయలు వాది క్రయం: రు 1040-00

అమీనా క్రయం : రు 3500-00

2) నెం 55 పట్టా దాఖలా మెట్ట సర్వే నెం 115 యి 13-35 ట్టులో యి 6-35ట్టు లేక 2-165 హె. వద్దులు: [తూ] వాగు [ద] రఘునాథరావు భూమి, [ప] పాత పాటి శేషు రెడ్డి భూమి కొంతవరకు. గుంటూరు రోశయ్య భూమి కొంతవరకు [వ] వ్యవసియోళ్ళ యానాదయ్య భూమి కొంతవరకు, చెరువుతట్టు.

వాది క్రయం : రూ 800-00

అమీనా క్రయం ; రూ 3000-00

—వై. జానకిరామయ్య.

డి. హో. త. అడ్వొకేటు.

In the Court of the District Munsif Alur

E. P. 95/74 in O S. 103/68

D. R. Laxmi Narayana Rao, S/o Krishna Murthy Acharlu Resident of Aspari —D. H

Vs,

1) A.G. Narayana Swami S/o Late G Pullaiah, Resident of Penukonda. 2) A G Rama Swami,S/oLateG PuliaiahC/o Sri K. N. Guruswami, Resident Bangalore 4. 3) G Kallamma, Daughter of Late of Pullaiah,w/o Hanunamthappa Resident Penchalpadu. 4) A. G. Sreenivasa Murthy, Resident Mysore. 5) G. Krishna raju, S/o. A G. Ramaswami (D-2) and Garden of late G, Pullaiah. Resident Bellary

ఈ నెంబరులో సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా 2, 4 ప్రతివాదులకు యాలం నోటీసు తారీకి కోరినందున మీ అక్షేపణలు తే 6-11-75 ది తెలుపుకోవలెను లేనియెడల మీ పరోక్షముగ విచారించబడును.

— బి. శ్రీరాములు, డి. హో. అడ్వొకేటు.



కడప డి॥ ము॥ కోర్టులో

ఇ. పి. 418/74 ఓ. ఎస్. 181/74

పొందగల పిచ్చయ్య —డి. హో.

ఎస్. ఎ. సత్తారుబాషా —జె. డి.

పై నెంబరులో షెడ్యూలు దాఖలా అస్తిని తే 1-12-75 దిన పగలు 10-30 గంటలనుండి సాయంత్రం 5 గంటల లోపల వేలం కోర్టులో వేదురుకు నవాలు దార్లు వచ్చి నవాలు చేసుకోవచ్చునని తెలుపడమైనది.

—షెడ్యూలు—

కడప డి॥ కడప సబ్ డి॥ కడప మునిసిపాలిటీలో చేరిన నెం 11/43-ఎ గల యింటికి చెక్కుబంది వివరం— [తూ] షేఖు అమీనాబీవి దుక్కిటాగా [ప] మమ్ము సాబ్ ఇల్లు [వ] నిళ్ళకుంట [ద] బుడన్ సాబ్ యిల్లు. ఈ లోనైన యిల్లు తూ-ప॥ 12 గజములు అనగా 10-97 మీటర్లు, వు-ద॥ 10 గజములు అనగా 9-10 మీటర్లు యీ కొలతలలోనైన 4 అంకణములయిల్లు వు-ద॥ దిశలలో విడువ కాగా చుట్టు గోడలు. అమీనా మతింపు : రు 500-00

—పి. సుబ్బారావు,

డి. హో. త. అడ్వొకేటు.

తిరుపతి డి॥ ము॥ కోర్టులో

యస్. సి 91/74. ఇ. పి. 355/74.

పెమటూరి వీకిరెడ్డి —వాది.

గుబ్బంకొండ వెంకట్రెడ్డి —ప్రతివాది.

పై నెంబరులోని ప్రతివాది తాలూకా ఈక్రిందకనిన షెడ్యూలు దాఖలా తాగాయిల్లు యా మునకుగాను తే 26-11-75 దీకి వాయిదా వేసియున్నది యెవరైనా పాడదలచుకున్నవారు వాయిదాదినం కోర్టుకు హాజరై పాడవచ్చును.

—: షెడ్యూలు వివరం: —

చిత్తూరు డి॥ చంద్రగిరి సబ్ డి. చంద్రగిరి తాలూకా పిచ్చినాయుడుపల్లెగ్రామంలో వ్యక్తివాదికి బాధ్యపడి ప్రతివాది స్వాధీనములోయుండు తూగాయి ంటికి హద్దులు వివరం: ఉత్తికి దక్షిణం, వీధికి తూర్పు, న్యూలకు పడమర, అబిశాపల కాళప్ప తాగాకు ఉత్తరం. ఈ మధ్యయుండు ఉ. ద. గజాలు 12 మీటర్లు 10-9728. తూ వ. గజాలు 12 మీటర్లు 10-9728 గల కాళీగాగ వతింపు రూ. 300 లు.

—యం. దొరైస్వామి

అడ్వకేటు.

వెంకటగిరి డి॥ ము॥ కోర్టులో

ఇ పి. 23/74 ఓ. యస్. 170/72

కొత్త శేషయ్యనాయుడు —డి హో.

1) మునగాల రమాలమ్మ 2) మునగాల నరసింహులు —జె డి లు

ఈ క్రింద కనపర్చిన జె. డి లకు హక్కు అనుభవస్వాధీనములో యున్న షెడ్యూలు దాఖలా అస్తిని సైకోర్టులో తే 10-11-75 దిన పగలు 11 గంటల లగాయతు బహిరంగముగా వేలం వేయ బడును పాడదలచినవారుపాడుకోవచ్చును.

—: అస్తి షెడ్యూల :—

నెల్లూరుజిల్లా వెంకటగిరిటౌన్‌గ్రామంలో పులుకొల్లువారిపాళెంలో జె డి. లకు హక్కు అనుభవస్వాధీనములోయున్న అస్తి వివరం:- అసెస్‌మెంట్ నెం. 2242. డోర్ నెం. 19-59 19-59/1 3 అంకణముల పెంకుటిల్లు, 3 అంకణముల బాహిస్థలం. హద్దులు: [తూ] ఉడతాల ఈశ్వరయ్య ఇల్లు, [ప] పులుకొల్లు శేషమ్మ ఇల్లు, [ద] సిగ్గనగల్ల గోపాలయ్య ఇంటి పోవుదారి [ఉ] పులుకొల్లు పాపయ్యఇంటికి పోవుదారి. డి హో. విలువ రూ 1300 లు.

అమీనా విలువ రూ 2500 లు

—వి రామదాసు

అడ్వకేటు.

స్వీయచరిత్ర

(4వ పేజికొరవ)

మిదా, చీరాలగుంటకు చెందినది వేముల పాటి భద్రవ్వ, అతడి సోదరుడు బుచ్చయ్యల పేరుమీదను, పావులేటివండా భూములు మంచెళ్ళ రామకృష్ణమ్మ పేరు మీదనూ రాయించడం జరిగింది. దివరి మాటగా నేను చెప్పవలసిందేమంటే ఒక వది సంవత్సరాలపాటు అంటే 1821 నుంది 1830 వరకూ శ్రోత్రియం భూములకు సంబంధించిన లావాదేవీలలో నా దృష్టి ఎప్పుడూ వుంటూనే వచ్చింది.

1822 ప్రారంభంలో మూత్ర కోశ సంబంధంగా నాకు దాలా జబ్బుచేసింది. భరించరాని బాధతో సిలవలేక పోయినాను. మోకాళ్ళరరకూ తరించలేని నొప్పి వ్యాపించేది. నా వైద్యమిత్రులు కొందరు, అందులో ముఖ్యంగా డాక్టర్ విలియం స్కాట్, గాలిమార్పు అవసరమని సలహా చెప్పారు. ఈ సలహాననుసరించి నేను మూడునెలలు శలవుపెట్టి, నెల్లూరు బయలు దేరాను. అక్కడా, ఒంగోలులోనూ మన వైద్యులెందరికో చూపించుకున్నాను కాని వ్యాధి నెమ్మదించలేదు. సెలవు అయిపోవ డంతో తిరిగి మద్రాసుకు చేరుకున్నాను. నా దురదృష్టం అంతటితో విడిచిపెట్టి పోలేదు మూత్రకోశంలో రాళ్ళవ్యాధితో, శరీరమంతా తరించలేని పోట్లతో, మూత్ర కృచ్ఛ్రరోగంతో దాలా బాధపడ్డాను ఈ పరిస్థితులలో నా ఉద్యోగ నిర్వహణలో తరచు సెలవుపెట్టవలసి వచ్చేది. నా యీ వ్యాధి మాటిమాటికి సెలవుపెట్టవలసి రావటమూ పై అధికారుల అసంతృప్తికి గురికావచ్చునని తలచి, అప్పటికే 22 సంవత్సరాలు ఉద్యోగం చేశాను బట్టి పించను తీసుకొని ఉద్యోగవిరమణ చేద్దామని ఆలోచించుకొని, నా ప్రోమోషిలాషిన్ని, మేలుచేసినవారూ అయిన విలియం ఆలివర్‌గారిని, ప్రత్యేకించి చెప్పుకోదగిన నాస్నేహితుడు ఎ. నమశ్శివాయ చెట్టిగారిని సంప్రదించాను కాని యీ సన్నిహితులు, మందిసలహా చెప్పారు-మారు ప్రాంతాల వాతావరణంలో మరొకసారి గాలి మార్పుద్వారా ఆరోగ్యం బాగుపడు తుందేమో ప్రయత్నించి చూడమన్నారు. నాకు మేలుచేసిన ఆలివర్ దొరగారికి నాయందున్న విశేషమైన సదభిప్రాయాన్ని బట్టి, సదర్ కోర్టులోనిజడ్జీలకు నా విషయంగా అయనచేసిన సిఫారసుల్ల మళ్ళీ నాకు ఆరునెలల సెలవు మంజూరు అయింది. దూరప్రాంతాలకు వెళ్ళవాటి అక్కడి గాలిమార్పువల్ల ప్రయోజనం పొందటానికి అవకాశం లభించింది. ఈ సెలవు మంజూరును పురస్కరించుకొని సుప్రీంకోర్టు జడ్జీల అనుమతిపొంది సకుటుంబంగా 1822 ఆగస్టు 8వ తేది గురువారానికి సరి అయిన శ్రీముఖ నామ సంవత్సర శ్రావణశుద్ధ సప్తమి రాత్రి మద్రాసును వదిలిపెట్టాను. మద్రాసును వదిలిన ఏకు రోజులలో నెల్లూరు చేరుకున్నాను నా ఆంతర్యమంతా ఇక్కడా ప్రయాణం చేద్దామనే వుండినది అది జరుగుపెట్టలేదు. నా సోదరుడు వెంకట కృష్ణయ్యకు కాని, ఇతర సోదరులు, బంధువులకుగాని ఈవిషయం నేను తెలియ పరచలేదు. నెల్లూరులో ఒక్కరోజుమాత్రమే వుండి ఉత్తరంగా ప్రయాణం సాగించాను. కొనిజేడు, ఆక్కడినుంది ఒంగోలు, అపైన గుంటూరుకు వెళ్ళాను గుంటూరులో తాము పాపయ్యగారనే అయనచ భాగా అయనభార్య అనాడు సహగమనం చెయ్యడం నేను చూశాను భర్తతోపాటు దిగిన్కో అమె సహగమనం చేసింది

నా భార్యతోపాటుగా అక్కడినుంది ఏలూరుమీదుగా రాజమండ్రి చేరాము మాకు బంధువైన ఆదిరంబ అయిందారు కాకా కొచ్చెర్లకోట వెంకటరావుగారితో బదు రోజులున్నాము. అక్కడినుంది ఇంకా ముందుకు సాగి పెద్దాపురం, పిఠాపురం, విజయనగరం, శ్రీకాకుళం, గంజాము మీదుగా 1822 అక్టోబరు 12 వ తేది పూరీ జగన్నాధంచేరి అక్కడ నాలుగురోజు లున్నాము అటుతరువాత 15 వ తేది బయలుదేరి కటక్, పిప్పరి, బాలవంతి మీదుగా 1822 క్టోబరు 18 వ తేదివారు కటక్ ప్రవేశించాము. అక్కడనుంది కటక్ దాకా ప్రయాణించినట్లు తెలియజేస్తూ అలి వర్‌గారికి లేఖవ్రాశాను. ఈ లేఖలో నా ఆరోగ్యంలో మార్పేమి కనిపించలేదని, కాశీపోదామని సంకల్పమున్నదని, అక్క డికి చేరినతరవాత గాలిమార్పు ఏమైనా సత్ఫలితం కలుగజేస్తుందేమో చూస్తానని వారికి వ్రాశాను. 1822 అక్టోబరు 19 వ కటక్‌కు వదలి, మహానదినిదాటి తగయ, చెటయ్య, సంకరాయ్, బ్రాహ్మినిహాడలి, వైతరణినది, రోహియ, బహారిపూర్, భద్రక్, సిమిలేయ, సూరంగిలమీదుగా అక్టోబర్ 24 తేది బాలేశ్వరపురం చేరుకొని, 27 వ తేదివరకు అక్కడగడిపాము అక్కడినుంది హాలివిదక్, బస్త (సువర వారకనదినదాటి). దంతోని, రయిరా సరాయ్, ధన్‌మురి, గానవటడ, చరక పూర్‌లమీదుగా అక్టోబరు 31 వ తేదిన మేదినిపూర్ చేరుకొన్నాము. అక్కడ నాకు పెద్దపెట్టున జ్వరంవచ్చి దాలాజబ్బు చేసింది. ఇక మద్రాసుకు తిరిగిపోదామని నిశ్చయించుకొన్నాముకూడా. అయితే అప్పటి పరిస్థితుల్ని మళ్ళీ అలోచించు కొని, ఇంకలో మామూలు ఆరోగ్యం దృష్ట్యా కొంత మెరుగనిపించి కాశీదాకా వెళ్ళాలనే మళ్ళీ నిశ్చయించుకొన్నాము.

నవంబర్ 2 తేది మధ్యాహ్నం మేదినిపూర్‌లో బయలుదేరి అనిల్ సరాయ్ చేరాము. అక్కడ మద్రాసు కావురస్తుడైన సింగర వెంకటరామాచారి దాలా తబ్బు పడగా, అయన్ను డోలీలో ఎక్కించుకొని అయనను వెంబడించుకొని నానదేవ్, హాజిపూర్, మాయపూర్, విషణపూర్, వంద్రకోన, బెంకోడ, బితన, ఆర, గారంగ్, రఘునాథపూర్, వందబాక్యరి, భస, అంగువల్లి, గూమెయ, చత్ర, దిగ్నగరల మీదుగా 1822 నవంబరు 22 నాడు హజారాబాగ్‌లో అడుగుపెట్టాము. అక్కడ నా వ్యాధి ఎంతగా ప్రబలిందంటే పూర్తిగా ఒకరోజుకూడా నేను స్పృహలేకుండా వుండిపోయినాను. మావాళ్ళంతా నాతో వదలుకున్నారు. లేదా మినుకుమినుకుమనే ఆశ ఏమైనా వున్నదేమో అప్పుడు వాళ్ళకు. ఇది దండువుండే ప్రదేశం. ఇక్కడి వైద్యాధికారి దగ్గరకు నన్ను తీసుకొని వెళ్ళారు. అయన ఒకరకన్ను వాచిపోయి ఎప్పుడూవుంది కానలేనంతందులయిస్తూ వెంటనే నాకు వైద్యంచేశారు ఇక్కడ రోజులుండి, కొంచెం నెమ్మదించడంతో ప్రయాణం సాగించాము. డిసెంబరు 3-వ తేదిన హజారీబాగ్‌ను వదిలిపెట్టాము. కట్టర్ ముసాయి కాందుబీ, దవీగమ, కోసలమీదుగా 1822 డిసెంబర్ 8 వ తేది గయ చేరాము. అక్కడ 1823 జనవరి 4 వ తేదివరకువుండి, అక్కడ చేయవలసిన కర్మలన్నీ నిర్వర్తించాను ఈపవిత్ర క్షేత్రంలో మేము గడిపినరోజుల్లో నేను మాత్రమేకాక, ఇంచుమించు మా పరివారమంతాకూడా జ్వరపడి, మంచమెక్కిన పరిస్థితి ఏర్పడింది. నావ్యాధి దాలాముదిరి పోయింది. జ్వరం, తలనొప్పి, తలమీద వాపుంకు, వృష్ణంమీద వ్రణం, మూత్ర కోశంలోనొప్పి వీటన్నిటితో బాధపడ్డాను. ఈ ప్రదేశంలోని వైద్యాధికారి దాలా సజ్జనుడు. హజారీబాగ్ వైద్యాధికారినుంది ఈయనకొక సిపార్సు లాయి తెచ్చాను. దయతో ఈయన అప్పుడప్పుడు వచ్చి నన్ను చూస్తుండేవాడు. కానసిన మందు లిచ్చి ఆయనవద్దగరవనిచేస్తున్న దేశీయులైన వైద్యులను పంపుతుండేవాడు. నిత్యావసర వస్తువులన్నీ ఇక్కడ దాలా చౌకగా లభిస్తూ వుండడంవల్ల ఇక్కడ మేము అర్ధనెలవుందని అంచనావేసుకున్న మొత్తం మించకుండానే అర్థయింది. అయితే ఒక విషయంమాత్రం తప్పక చెప్పాల్సి వుంటుంది గయలో ఆరవవసిన సమస్త కర్మకాండలుగాను సర్కారువారు 4½ రూపాయలు చెల్లించాలని కట్టుబడిచేశారు. గయకు చుట్టుప్రక్కల వున్న ప్రదేశాలన్నీ కలుపుకొని అన్ని ముఖ్యప్రదేశాలలోనూ ఇవి కరా వున్నవి నిర్వర్తించవసిన విధులన్నీ నిర్వర్తించడానికి పైనపేర్కొన్న మొత్తమూ, ఇందులో కొన్నిటిమాత్రమే నిర్వర్తించడానికి 3½ రూపాయలూ సర్కారువారు నిర్ణయించగా, మరి గయావాసిలు నిర్వంచింది వుద్యుక్తానే పెద్ద మొత్తాలు, వారి అక్రమప్రవర్తన, బితండావాదం, దూషణమైన వారి వడవడి దాలా కంటగింపు కలిగించేవిగా వుంటాయి. వాళ్ళు దగ్గరుండి చేయించినవని చేయించే టప్పుడు దాలా బాధిస్తారు. నావిషయంలో ఇది దాలా అనుభవానికి వచ్చింది. నేను తుదుర్చుకొన్న గయావాసికూడా నన్ను దాలా బాధించాడు. వాస్తవ వివరాలు, ఈ ఉద్యోగం పోదా, ఆస్తి పాస్తులు మొదలైనవాటినిగూర్చి ప్రమాణం చేసి చెప్పవలసిందిగా నిర్బంధించాడు. గయలో నిర్వర్తించవలసినవన్నీ పూర్తిచేసుకొని, 1823 జనవరి 4న గయను వదిలిపెట్టి కాశీ ప్రయాణమైనాము. వంబన్‌పూర్, గవ, దాపూడ్‌నగర్, అక్రూర్, శివసాగర్, ఫరాకాబాద్, మహమ్మద్‌గంజ్, మొగల్ సరాయ్‌ల మీదుగా మేము ప్రయాణం చేశాము. సాధారణంగా ఒకదానికొకటి వుండేట్లుకాక ఈ ప్రదేశాలు కొంత దూర దూరంగా వున్నాయి. కాని మాకుమాత్రం ఒకందుకు సంతోషం కలిగింది. ఏమంటే ఇక్కడి భూమి నెల్లూరుజిల్లా నేలమాదిరిగానే వుంది. — (సశేషం)

——

సినిమా

(9వ పేజీ కొరవ)

"జీవనజ్యోతి" చిత్రంతో తారావధానికి చేరుకున్న దర్శకుడు శ్రీ విశ్వనాథ్.

విశ్వనాథ్ యీనాడు యింతటి స్థానానికి చేరుకోగలిగాడంటే, అందుకు కారణం ఆయనలోవున్న చిత్రకర్తీ, ప్రమశిక్షణ! ఏ స్థానానికి అయితే ఆయన అర్హుడో, సరిగ్గా అదేస్థానం ఇచ్చింది.

అయన ప్రస్తుతం రూపొందిస్తున్న చిత్రాల్లో అతిముఖ్యమైనది "మాంగల్యానికి మరోముడి." పేరుకు తగినట్లుగా విప్లవాత్మకమైన చిత్రంయిది. చిత్రంలోని మూడు ముఖ్యపాత్రలను రామకృష్ణ, దేవదాసు, జయప్రద పోషిస్తున్నారు.

"ఇంటర్నేషనల్ వుమెన్స్ ఇయర్" కాబట్టి, ఆడవాళ్ళను అందరం ఎక్కించే కథను వ్యాపారు విశ్వనాథ్ మక్కుల విషయంలో ఆడది మగవానికంటె ఎందులో తీసిపోకు దిని ఎందుకు తిని పోవాలి?-అన్నదే "మాంగల్యానికి మరోముడి"లో మనకు ఎదురయ్యే ప్రశ్న! మగవాని చేష్టలకు, అవలక్షణాలకు ఆడది బానిసకాక తప్పదా? లేక ఆ "మాంగల్యానికి మరోముడి" వేసుకోవద్దా? అని ప్రశ్నించే జయప్రద ఈ చిత్రంలో స్త్రీల ప్రతినిధి! నిర్మాత శ్రీ వాసు శేషగిరిరావు.

విప్లవాత్మక చిత్రాలు కరువై, అయదవు తున్న యీ రోజుల్లో యిట్టాంటి చిత్రాలు గంటాయివనంలో తులసి మొక్కవలె మనకళ్ళకు గోచరిస్తాయి. అదేనమయాన, యీనాటి సంఘంలో తులసిమొక్కలకు ఏంస్థానం వుంది మనం అర్థం చేసుకోవాలి!

——

జిల్లావార్తలు

(5వ పేజీకొరవ)

డైరెక్టర్లబోర్డు సమావేశం జరిగింది. చేర్మన్ శ్రీ కె. కె. నారాయణ్; డైరెక్టర్లు శ్రీయుతులు కె. ఎల్. ఎన్. ప్రసాద్, మాగుంట సుబ్బరామిరెడ్డి, పెండెకంటి వెంకటసుబ్బయ్య, ఆర్. సురేంద్రరెడ్డి, ఎ.ఎన్. శ్రీనివాసరావు, టి. ఆర్. శివరామన్, హార్బన్స్‌లాల్ ప్రభృతులు పాల్గొన్నారు.

డైరెక్టర్లందరూ వాకాడు సంస్థలను చూచారు; విద్యానగర్ కళాశాలను దర్శించారు. ఈ సంస్థలు, ఆచ్చటిసేవ వీరికి అద్భుతమనిపించాయి. అందువల్లనే అడగకుండా ఆంధ్రబ్యాంకు వాకాడు సంస్థలకు 25 వేల రూపాయల విరాళం యిచ్చింది. ఇందులో 5 వేలు కాలేజి లైబ్రరీకి పుస్తకాలు కొనడానికి, 20 వేలు ఫిక్సెడ్ డిపాజిట్‌లోవుంచి దానిమీదవచ్చే వడ్డీ పేద విద్యార్థుల స్కాలర్‌షిప్పులకు కేటాయించడం జరిగింది. ఆంధ్రబ్యాంకు ఈ విధంగా మరే సంస్థకైనా విరాళం యిచ్చిందోలేదో తెలియదుకాని, ఈ విరాళం సార్థకమైనదేగాదు, ఆ సంస్థలకు విలువైన గుర్తింపు అనికూడా చెప్పాలి.

బ్యాంకు డైరెక్టర్లకు శ్రీ జనార్థనరెడ్డి ఆ మధ్యాహ్నం శాకాహార మాంసాహారవిందు చేశారు. ఆనం సంజీవరెడ్డి, ఎస్. వి. కె. వగైరా చైతు ఆహారాలుకూడా విందు రుచి చూదారట.

చిట్టిగుంట ఐ. ఒ. బి.

చిట్టిగుంట ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు శాఖ డిపాజిట్ల గాలానికి మంచి ఎరే తగిలించింది! జులై 30 తేది బ్యాంకి శాఖ ప్రారంభమైనప్పుడు నెలలోపల ఖాతాలు ప్రారంభించినవారికి బహుమతుల పథకమంటూ ఒకటి ప్రారంభించారు. మొన్న 22 తేది బహుమతులిచ్చారు. ఎరేజాబాక్స్, టేబిల్‌లైటు, పెట్టెపెట్టు పెన్ను – పెద్ద బహుమతులు గదూ! జనపాల యానాదిరెడ్డి (చింతలగిరివారి ఖండ్రిక) ఎం. చిన వెంకయ్య, జి.వి. రమణయ్య (చిట్టిగుంట) మొదటి రెండు బహుమతులు పొందారట.

రాపూరు మిరప పంటను కరెంటు కరువు ముంచింది!

రాపూరు తాలూకా రైతాంగానికి ఊపిరి మిరపపంట తాలూకా మొత్తమ్మీద హెచ్చు తక్కువ 5 వేల ఎకరాల్లో మిరప సాగవుతుంది. మెట్ట మిట్టలకు అంతకు మించిన ప్రాణాధారం ఏముంటుంది?

కాని ఈ సంవత్సరం విద్యుచ్ఛక్తి శాఖీయుల పుణ్యమా అని రాపూరు రైతులు మిరపకు తిలోదకాలివ్వవలసి వస్తుంది. వారం, పదిరోజుల్నుంచి కరెంటు సక్రమంగా సరఫరా కావడంలేదు. కరెంటును నమ్మకొని నాట్లకు పూనుకోవడం, తీరా పనిలోకి దిగబోయేసరికి కరెంటు నాగా పెట్టడం – ఇదీవరస!

ఈ ప్రాంతంలో మిరపసాగుకు ఇదే అదను. ఇది దాటిందంటే ఆశవదులుకోవల్సిందే! తీసివుంచిన నారు చెడిపోతుంది. పైగా నాట్లకు పిల్చిన కూలీలకు ఉత్తపుడియంగా కూలీ ఇవ్వాల్సి వస్తుంది.

రాపూరు రైతాంగం చాలా ఆందోళన పడుతోంది. కరెంటుకు కొత వున్నప్పుడు సరఫరా సరిగ్గాలేదంటే అర్థంవుంది. కాని యిప్పుడేమొచ్చింది? పైగా కరెంటుదార్లీలు పెంచి పారేస్తున్నారాయె. మరి రైతులకు కనీసావసరాలకైనా విద్యుచ్ఛక్తి యివ్వలేకపోతే ఎట్లా?

రాపూరు సమితిరాజు ఎం. ఆదినారాయణరెడ్డి ఈ పరిస్థితిని అధికారుల దృష్టికి తెచ్చి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాడు.

ఎల్లాయపాళెం అనాథ ఆస్పత్రి?

డాక్టర్లు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లకపోతే డిగ్రీలే యివ్వం పొమ్మంటున్నాడు ముఖ్యమంత్రి. బాగానేవుంది, కాని గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి వుద్యోగధర్మం విస్మరించే డాక్టర్లను అడిగేదెవ్వరు?

కోవూరు తాలూకా ఎల్లాయపాళెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అనాథ ఆస్పత్రిగా వుందంటూ, బెంగళూరు – అగ్రికల్చరల్ యూనివర్సిటీ అధ్యాపకుడు డాక్టర్ కోటంరెడ్డి గోపాలరెడ్డి పెద్దబాబు వ్రాస్తున్నాడు. మాకు వ్రాయడమేకాదు; ఆరోగ్యమంత్రికి, డి. ఎం. ఎస్. కు, డి. ఎం. ఓ. కు కూడా ఫిర్యాదులు చేశాడు.

డాక్టర్ గోపాలరెడ్డి స్వస్థలం ఎల్లాయపాళెం. ఆయన చేసిన ఫిర్యాదు యిది–



శుభాకాంక్షలు

చెన్నూరు– శ్రీ అల్లి కృష్ణయ్య కుమారుడు ధనంజయ్, ఎం. ఫార్మా – వున్నత పరిశోధనకు (25 తేది) అమెరికాకు బయుదేరి పోయాడు. ధనంజయ్ ప్రస్తుతం ఆంధ్ర యూనివర్సిటీలో రిసెర్చి చేస్తున్నాడు. ధనంజయ్‌కు మా శుభాకాంక్షలు.

డాక్టరుకు నెల్లూరులో ప్రయివేటు ప్రాక్టీసు వున్నందువల్ల, మధ్యాహ్నం తర్వాత ఆస్పత్రికి రాడట. ఉదయంపూట కూడా 9-30 గంటలగ్గాని రాడట. ఆస్పత్రి సిబ్బంది 'యథారాజా తథాప్రజా' అన్నట్లుందట. తాను 10 తేది ఆస్పత్రికి వెళ్తే డాక్టరు లేడట; ఒక్క కాంపౌండరు తప్ప మిగతా ఎవరూలేరట. తన సేద్యగానికి ఇంజెక్షన్ యివ్వమంటే, మధ్యాహ్నం తర్వాత యిచ్చే అలవాటు లేదన్నారట. కారణం–స్టెరిలైజేషన్‌కు కిరసనాయిలు లేదని చెప్పారట.

ఈ ఫిర్యాదుచేస్తూ, డాక్టరు ఎల్లాయపాళెంలోనే కాపురం వుండేట్లు చేయాలని; కిరసనాయిలు కొనడానికి గతిలేకపోతే, పంచాయితీని అడిగైనా తెచ్చుకొమ్మని; లేదా తానైనా ఉచితంగా సరఫరా చెయ్యగలనని ఆయనంటున్నాడు.

దీనికి మంత్రిదాకా పోవాలా? డి. ఎం. ఓ. గారు విచారిస్తే పోదా?

వావిళ్ళనుంచి ప్రధానికి..!

కోవూరు తాలూకా వావిళ్ళ వ్యవసాయ కూలీ సంఘంవారు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ఒక అర్జీ పంపుకున్నారు. అందులో–

మావూరి చెర్వులో నీళ్ళు నిల్వవుండకపోవడంవల్ల, ఆ చెర్వు లోతట్టు 600 ఎకరాలను హరిజనగిరిజనాది భూవసతిలేని నిరుపేదలకు ప్రభుత్వం పట్టాలు పంచిపెట్టింది. ప్రభుత్వంయిచ్చే అప్పుసప్పులతో మేమెట్లాగో కష్టపడి ఆ భూమిని సాగుచేసుకొంటున్నాము.

మా గ్రామంలోని కొందరు భూస్వాములు స్థానిక అధికారులతో మాపై లేని పోని చాడీలుచెప్పి, మమ్మల్ని యిబ్బంది పెట్టున్నారు. వారి పొలాలకు నీరుపారనివ్వకుండా చేస్తున్నామని; మా పొలాలు మునిగిపోకుండా చూచుకోడానికి, చెర్వుకట్ట తెగగొట్టున్నామని అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు.

ఇవన్నీ సర్వాబద్ధాలు. మా పొలాలు మునకకు గురయ్యే ప్రమాదం రానేరాదు కాబట్టి కట్ట తెగగొట్టే అవకాశం లేనేలేదు. ఏదో దురుద్దేశంతో, మమ్మల్ని ఆ పొలాలనుండి తరమగొట్టాలనే అభిప్రాయంతో భూస్వాములు ఈ ఫిర్యాదులు చేస్తున్నారు.

వందమంది నిరుపేదల బ్రతుకు బ్రతుకులుఆధారపడివున్నాయి యీపొలాలమీద. భూస్వాముల మాటలువిని, అధికారులు మమ్మల్ని మా పొలాలకు దూరంచేస్తే, మేమెట్లా బ్రతకాలి? మమ్మల్ని కాపాడండి; మాకు అన్యాయం జరగకుండా చూడండి.

–ఇదీ వారివేదన. ఏదో ముప్పు రాబోతుందనే భయం వారిలోవుంది. స్థానిక అధికారులు తమపై క్రోధంతో వున్నారని వారంటారు. మొన్న రిజర్వు పోలీసును దింపినారట; అరెస్టులు చేశారట. వీళ్లను కలెక్టరు ఆదుకోవాలి.

సూళ్లూరుపేట గ్రామాలకు కరెంటు ప్రసాదం

ఆం. ప్ర. ఎలక్ట్రిసిటీబోర్డు అధ్యక్షుడు శ్రీ నార్ల తాతారావు ఇటీవల సూళ్ళూరుపేటలో విద్యుత్ వినియోగదార్లసంఘాన్ని ప్రారంభించారు. రామాపురం, పన్నంగాడు వగైరా సరిహద్దు గ్రామాలకు రెండుమూడు నెలల్లో కరెంటు యిస్తామని, 69 హెస్తపాళెంకు కూడా త్వరలో విద్యుత్తు ప్రసాదించగలమని; తుమ్మూరు పంపింగ్ స్కీము పని త్వరలో పూర్తిచేయించగలమని తాతారావుగారన్నారు.

సూళ్ళూరుపేట ఎమ్మెల్యే శ్రీ పిట్టల వెంకటసుబ్బయ్య సభను అధ్యక్షించాడు. సూళ్ళూరుపేట, వెంకటగిరి, ఉదయగిరి తాలూకాలకు క్లస్టరు స్కీము మంజూరు చెయ్యాలని శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి కోరాడు. హెస్తపాళెంను హరిజనవాడతో సమానంగా పరిగణించి, కరెంటు యివ్వాలని; వెనుకబడిన తాలూకాలకు విద్యుదీకరణబోర్డుకు లాభదాయకం కాకపోయినా, వెనుకబడినతనాన్ని దృష్టిలో వుంచుకొని కరెంటు యివ్వాలని శాసనసభ్యుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి సూచించాడు. సమితిరాజు శ్రీ బద్దెపూడి పేరారెడ్డి రైతులెదుర్కొంటున్న కరెంటుబాధలు చెప్పుకొన్నాడు. సూళ్ళూరుపేట సర్పంచ్ శ్రీ అలవల వెంకటేశ్వర్లుగుప్త ఒక వినతిపత్రం చదివించుకొన్నాడు.

లేగుంటపాడు సరదా!

ఈసారి దసరా వేడుకలగాను లేగుంటపాడు 4 వేల రూపాయలు తగలేసి సరదా తీర్చుకొన్నదట! నాటకాలు, నాట్యాలు, పాటకచేరీలు, తప్పెట్లు తాళాలు – ఒకటేమిటి? ఆ పదిరోజులూ కంటిమీద రెప్ప వేసినవాడు లేడట. చుట్టుపక్క పల్లెలనుంచి వేలాదిజనం విరగబడ్డారట. బెజ్జి రామచంద్రారెడ్డి, సిదిముసిలి సోదరులు, గ్రామ యువకులు ఉత్సాహంతో ఈ సంబరాలు జరిపించారట.

ఆ ధ్యాన్సులుచూచి మా 'శివారెడ్డి' కవిత్వంలో పరవశించాడు–

అందాల రామ చిలకలు
చిందు వలేవుంది రామచంద్రారెడ్డి!
ఎందుండి వట్టకొస్తివి?

వందలిర్పినికి క్యానకు, నల్లులిశెరా!

4 తే ఇవ్వ చెయ్యడానికి యింకోకంటే మంచిపని కనపడ్లేదా లేగుంటపాడు ?

బోగీలు లేవోచిటో!

కావలి తాలూకా బోగోలులో హరిజన గిరిజనాది బలహీనవర్గాలవారు రైల్వే స్థలాల్లో ఇళ్ళు, గుడిసెలు వేసుకొని వున్నారు. అనాదిగా రైల్వేవాళ్లను నుంచి మనస్ఫూర్తిగా వీళ్ళ గుడిసెలకు మారుతుంటుంది. ఇటీవల రైల్వేవాళ్ళొక ఉత్తర్వు జారీచేశారట – మీరు రైల్వేస్థలం ఖాళీ చెయ్యకపోతే, మేమే మీ గుడిసె గిడిసెలు పీకిపారేస్తాము. 8 తేది పైగాలో వ్రకటించారట.

వానాకాలం. పైగా అంతా రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదజనం. ఇళ్ళు పీకేస్తామంటే, ఇక ఏచెట్టు క్రిందో గుట్టక్రిందో తలదాచుకోవడమే గతి!

కలెక్టరుకు, కావలి ఆర్. డి. ఓ. కు తమబాధలు వివరించుకున్నారట. రైల్వేవారివద్ద నిరభ్యంతర పత్రం తెచ్చుకొంటే, ఎక్కడైనా స్థలం యిస్తానని ఆర్. డి. ఓ. చెప్పారట. రైల్వేవారు అందుకు అంగీకరించినట్లుంది.

ఐతే నెలరోజుల్లోనైనా ఇళ్ళస్థలాలు మంజూరవుతాయా; అయినా ఈ వానల్లో యిళ్ళు కట్టుకోవడం సాధ్యమవుతుందా? ఈలోగా రైల్వేవారు తమ గుడిసెలు పీకిపారేస్తే ఏంచెయ్యాలి?– అని ఆ 75 కుటుంబాలవారు ఆందోళన చెందుతున్నారు.

రైల్వేవారు ఇన్నేళ్ల ఓపికపట్టి వున్నారు కదా; మరొక నాలుగైదు నెలలు కళ్ళు మూసుకోగూడదా?

మందులులేవు - డాక్టరమ్మలేదు!

కలిచేడు మైకా కార్మిక సంక్షేమనిధివారి ఆస్పత్రిలో మందులులేవని; రోగాలతో బాధపడుతున్న కార్మికులు నానాయాతనలకు గురవుతున్నారని ఒకరు వ్రాస్తున్నారు.

అంతేకాదు; కలిచేడుకు 20 మైళ్ళలోపున లేడిడాక్టరులేదని; కార్మిక స్త్రీలు ఇబ్బందిపడుతున్నారని; సంక్షేమనిధి ఆస్పత్రికి వెంటనే ఒక లేడీడాక్టర్ను వెయ్యాలని కోరుతున్నారు.

మాటకచేరి

(5వ పేజీ కొరవ)

ఒకవేళ నిఘంటువులు వారన్నట్లు అక్షరాల ఫోర్జరీయే జరిగుంటే, వెయ్యి వగోడాలు (రు 3500లు) యిచ్చి 'ఆంధ్రదీపిక'ను కొనుగోలు చేసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుండి పోయారా? పోనీ, పండితులు భాషాభిమానులైనా ఏమీఅనకుండా వుండిపోయారా? అందులోనూ, మండూరివారి 'ఆంధ్రదీపిక' నాలుగు ముద్రణలు పొందినట్లు తెలిసింది. ఈ కాలమిస్టు పరిచయం చేసింది 1882 నాటి మూడవ ముద్రణ; కానా వెంకటరావుగారు 1892 నాటి ఎడిషనొకటి తమ తండ్రిగారి వద్ద వుండేదని అంటున్నారు. పదేళ్ళకొకసారి ముద్రణ అవుతూ వచ్చిందంటే, ఆ రోజుల్లో ఈ ఆంధ్రదీపికకు మంచిగిరాకీయే వుండి వుండాలికదా? మరి అంత ప్రఖ్యాతంగా వున్న నిఘంటువు ఫోర్జరీ, లేదా గ్రంథచౌర్యం అయితే ఎవరూపట్టించుకోలేదా?

ఏదేమైనా, ఒక్కటిమాత్రం స్పష్టం. మండూరి వారు మామిడి వారి (ఇద్దరూ వైశ్యులే!) 'ఆంధ్రదీపిక'ను అప్పటంగా స్వాంతం చేసుకొన్నాడో లేదో కాని, అప్పటికే ప్రఖ్యాతిగాంచిన ఆ పేరును మాత్రం తనది చేసుకొన్నాడు. ఐతే అంతమాత్రాన్నే దాన్ని అందరూ మామిడి వెంకయ్య 'ఆంధ్రదీపిక'గా పొరబడి, వికగ్గుఱి కొన్నారని అనుకోలేం. అది నాలుగు ఎడిషన్లు పడిందంటే, దాంట్లోని సత్తా, సరుకే కారణంగా ఎంచుకోవాలి.

అసలు సూచించినట్లు ఈ రెండు దీపికలనూ తైపారువేసి చూడడం అవసరం. కానీ యిక్కడ ఈ కాలమ్ స్థలం అంతటి అవకాశంలేదు.

వెంకయ్య 'ఆంధ్రదీపిక' ప్రధానంగా కావ్యాలలోని సంస్కృతపదాలాకి తెలుగు అర్థాలిచ్చిందని పూర్వ కవితకులు అన్నారు. తెలుగు కావ్యాలను చదువరోడానికి, వాటిలోని జటిలమైన పదంధాలను అర్థంచేసుకోవాటానికి ఉపకరించే నిఘంటువుగా దాన్ని పేర్కొన్నారు.

రంగనాయకులు శ్రేష్ఠి 'ఆంధ్రదీపిక' అట్లాంటిది; ఆ లక్ష్యంతో రాసిందిగా కనపడదు. హైస్కూలు విద్యార్థులను దృష్టిలో వుంచుకొని, వ్యవహారంలోవున్న అన్ని రకాల పదాలకూ అర్థాలివ్వాలనే ఉద్దేశంతో సమకూర్చిన నిఘంటువుగా తోస్తుంది. మరొక విశేషం–వ్యావహారిక భాషాపదాలు కూడా ఇందులో బాగా చోటుచేసుకొన్నాయి. "గ్రామ్యవ్యవహారాది శబ్దములు తెలియుటకై" అనేకానేక వ్యావహారిక పదాలకు అర్థాలివ్వబడ్డాయి. ఉదాహరణకు కొన్ని–

అవ, ఇవ, అవనంటి, ఇవ, ఎవ వగైరా ఉత్తరాది వాడుకపదాలకు అటు, ఇటు, అటువంటి, ఇటు, ఎటు అని అర్థాలివ్వబడ్డాయి. 'యాల' అనే యాసపదానికి 'ఏల' అని అర్థం యిచ్చాడు. ఉత్తుపదియము, అక్కాలాడు, ఒగ్గాతము, అణుంగులు (అడంగులు), ఒయిజా, అవమర్యాద, అనరాత్తుగా, అవారిగా, అంజిబోయాలు ఇట్లాంటి పదాలనేకం వున్నాయి.

పోతే ప్రభుత్వ వ్యవహారాలకు సంబంధించిన పదాలు కూడాకొన్నికనపడగుల్తాయి ఉదా: ఫిరియాది దారుడు, అమీను, ఉమేదార్, చిఠా, జమీను, జప్తీ రావణము, మజాకూరు వగైరాలు.

అంతేకాదు, పచ్చి బూతుపదాలకు కూడా సుద్దంగా అర్థాలివ్వబడ్డాయి!

మామిడి వెంకయ్య సంస్కృతపదాలకు తెలుగర్థాలిస్తే, మండూరి వారు తెలుగు పదాలకు సంస్కృత అర్థాలిచ్చిన సందర్భాలున్నాయి. నెతక్కువబిడ్డ – అంటే హీనమాన శిశువు అని అర్థం చెప్పాడు. పంతము = ప్రతిజ్ఞ. పప్పు = భక్ష్యము. తప్పుగంటాడు = ధూర్తుడు–ఇట్లాంటివ్వాడు.

482 పుటల నిఘంటువిది. పుటకు ఉరామరిగ్గా 50 పదాలున్నాయి. అంటే హెచ్చుతక్కువ 25 వేల పదాలకు అర్థాలివ్వబడ్డాయన్నమాట. "అంకణము-రెండు దూలముల మధ్య ప్రదేశము" అనే పదంతో నిఘంటువు ప్రారంభమై, "క్షేమము – గరళము"తో అంతమవుతుంది.

ఈ బాహుళ్యానికి తెలుగు నిఘంటువులంతగా అందుబాటులో లేని కాలంలో వచ్చిన నిఘంటువు ఈ 'ఆంధ్రదీపిక.' సూటిగా పై ఐదేళ్ళనాటి అకారాది క్రమ నిఘంటువుగా, దాదాపు యూతై ఏళ్ళు విస్తృతప్రచారంలో వుండిన నిఘంటువుగా ఈ 'ఆంధ్రదీపిక'కు తెలుగు సారస్వత చరిత్రలో చెప్పుకోదగిన స్థానం వుండాలి. కానీ దీన్ని కొన్ని మబ్బుతెరా మసకగ పరచినట్లున్నాయి. ఇప్పటికైనా దీనిస్థానం, అనాటి సారస్వత రంగంలో దీని విలువ, మామిడి వెంకయ్య నిఘంటువుకూ దీనికీ వున్న సంబంధం వగైరాలను సారస్వత పరిశోధకులు నిర్ణయిస్తారని ఆశిస్తున్నాడీ కాలమిస్టు.

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా	రు 20–00
6 మాసములకు	రు 11–00
విడిప్రతి	00–40

Vijey Enterprises


Vijey

ఫోన్: 1058


విజె ఎంటర్ ప్రైజస్

8. ఏ. సి. బిల్డింగ్సు - ట్రంకురోడు - నెల్లూరు.


విజె బ్రాండు ఫర్నిచరు



ఆఫీసు టేబిల్



డైనింగ్ కం టిపాయ్




సేఫ్ లాకరు

ఆకర్షణీయమైన రంగులలో లభించు

విజెవారి నాణ్యమైన, స్టీలు బిరువా స్టీలు ఫర్నిచర్, అల్యూమినియం ఫర్నిచరుతో మీ ఇంట్లను, మీ ఆఫీసులను, మీ ఫ్యాక్టరీలను అలంకరించుకోండి.

గ్యారంటీ ఒక సంవత్సరం

ఆల్ మొనార్డ్ ALMONARD



అందమైనవి సున్నితమైనవి. నాజూకైనవి, బహు ధృఢమైనవి. అయితేనేం శబ్దంలేకుండా అతితక్కువ కరెంటు ఖర్చుతో చల్లని ఆహ్లాదాన్నిస్తాయి. చాలా చాలా రకాలలో మీ అభిరుచులకనుగుణంగా లభిస్తున్నాయి. కోరుకోండి, వీరుకొండి మీస్వంతం చేసుకోండి. మాగ్యారంటీ రెండేళ్ళు.


కిల్లిక్స్ గృహోపకరణములు

KILLCKS

ప్రెషర్

కుక్కరు





గ్రైండర్ కం మిక్సర్

గృహిణులు భయపడవలసిన పని లేదు సులభంగా. లాభదాయకముగా, క్షేమంగా, మీ వంటావార్పు పరిభ్యాతిగాంచిన కిల్లిక్స్ వారి గృహోపకరణములతోచేసుకోవచ్చు.

ఎందువలనంటే!

అవి షాక్ కొట్టవు. ప్రాణాపాయం లేదు. చాలా తక్కువ ఖర్చు ఎక్కువ పనిచేస్తాయి. గలభా వుండదు. తక్కువ శ్రమ.

గ్యారంటీ ఒక సంవత్సరం.

తక్కువ ఖర్చుతో, సులభంగా మోపూరు పెరుగు కావాల్నా? వాడండి ఉమ్మడియార్స్ 2గంటలలో పెరుగుచేసే పరికరం. లభిస్తుంది మావద్ద. లీటరు పెరుగుకు ఒక్క పైసా కరెంటు ఖర్చుతో ఎలా చేయాలో చూపుతాం రండి.

మావద్ద మీకింకెన్నో గృహ పరికరములు:—

జయరాధా: 'Wet Ginder'

ఉమ్మిడియార్స్ పెరుగుచేసే మెషిన్

కిల్లిక్స్, నెరోలాక్, హెరాల్డ్‌వారి

'సాసపాన్' (దోశ పెనము), 'ఫ్రై పాన్స్'(వాడకట్ట) 'Casseroles' (కూరగిన్నెలు)

'Corning Carefe' (ఎంతవేడైనా ఎంత చల్లనైనా తట్టుకొనే పాత్రలు)

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore A. P.